# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 11-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:211 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## శ్మశానంలో చోరీ...

మహారాష్ట్రలోని జల్ గావ్ లో శ్మశానంలో దొంగలు పడ్డారు. చితిలో గాలించి కపాలం ఎత్తుకెళ్లారు. ముందురోజు సాయంత్రం ఓ వృద్ధురాలి మృతదేహాన్ని ఒంటిపై ఉన్న నగలను తీయకుండానే ఖననం చేసిన విషయం తెలిసి ఈ దారుణానికి తెగబడ్డారు. తులం బంగారం కోసం ఇంతటి దారుణానికి ఒడిగట్టడం విస్మయం కలిగిస్తోంది.




## ఐరాస భద్రతామండలిలో భారత్ స్థానం

# పొందాలి



### యూకేలో బాలీవుడ్ చిత్రాల నిర్మాణానికి ఒప్పందం కుదిరినట్లు ప్రకటన

- ఐరాస భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వంపై యూకే మద్దతు
- భారత్‌కు దాని సరైన స్థానం దక్కాలని వ్యాఖ్యానించిన ప్రధాని కీర్ స్టార్మర్
- ప్రధాని మోదీతో భేటీ అనంతరం కీలక ప్రకటన చేసిన బ్రిటన్ ప్రధాని
- గత పదేళ్లలో అతిపెద్ద వాణిజ్య బృందంతో భారత్‌కు వచ్చినట్లు వెల్లడి

**అక్టోబర్09,(నిజం చెప్తుతాం)**
ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లో భారత్‌కు శాశ్వత సభ్యత్వం దక్కాలన్న వాదనకు బ్రిటన్ నుంచి బలమైన మద్దతు లభించింది. ప్రపంచ వేదికపై భారత్ తన 'సరైన స్థానాన్ని' పొందాలని యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ గురువారం స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఢిల్లీలోని రాజ్‌భవన్‌లో సమావేశమైన అనంతరం ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.భారత్ సాధిస్తున్న అద్భుతమైన అభివృద్ధిని, అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించగల సామర్థ్యాన్ని స్టార్మర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "భద్రతా మండలిలో భారత్ తన హక్కుగా పొందాల్సిన స్థానాన్ని దక్కించుకోవడాన్ని మేము చూడాలనుకుంటున్నాం.అని ఆయన అన్నారు. భారత్ శాశ్వత సభ్యత్వానికి ఇప్పటికే అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, రష్యా వంటి దేశాలు మద్దతు తెలుపగా, ఇప్పుడు యూకే కూడా అదే బాటలో నిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## స్థానిక ఎన్నికల నామినేషన్ల

# స్వీకరణ ప్రారంభం

- తొలి దశ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ
- ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ
- ఈ నెల 11 సాయంత్రంతో ముగియనున్న గడువు
- పోటీ చేసే అభ్యర్థులకు పలు సూచనలు చేసిన ఎన్నికల సంఘం
- నామినేషన్ దాఖలుకు ఐదుగురికి మించి రావొద్దని ఆదేశం



**హైదరాబాద్,అక్టోబర్09,(నిజం చెప్తుతాం)**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. తొలి విడత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఈ రోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్ వెలువడటంతోనే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఎన్నికల బరిలో నిలవాలనుకునే అభ్యర్థుల కోసం ఎస్ఈసీ పలు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,963 ఎంపీటీసీ, 292 జడ్పీటీసీ స్థానాలకు తొలి దశలో ఎన్నికలు జరగనున్నాయి. అభ్యర్థులు తమ నామినేషన్లను ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాల్సి ఉంటుంది. స్వీకరించిన నామినేషన్లను అక్టోబర్ 12న అధికారులు పరిశీలిస్తారు.



## కల్తీ దగ్గు మందు

# కల్లోలం

- మధ్యప్రదేశ్‌లో కల్తీ దగ్గు మందుతో తీవ్ర విషాదం
- మృతుల సంఖ్య 22కి చేరినట్లు అధికారిక ప్రకటన
- సిరప్‌లో విషపూరిత డైథిలిన్ గ్లైకాల్ గుర్తింపు

**అక్టోబర్09,(నిజం చెప్తుతాం)**
మధ్యప్రదేశ్‌లోని ఛింద్వాడా జిల్లాలో కల్తీ దగ్గు మందు సృష్టిస్తున్న విషాదం అంతకంతకూ పెరుగుతోంది. తాజాగా మరో చిన్నారి చనిపోయాడు. దీంతో మృతుల సంఖ్య 22కు చేరింది. ఖాజ్రీ అంటు గ్రామానికి చెందిన అయిదేళ్ల మయాంక్ సూర్యవంశీ, నాగ్?పూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి ప్రాణాలు కోల్పోయాడు. కిడ్నీలు పూర్తిగా విఫలం కావడమే మృతికి కారణమని వైద్యులు తెలిపారు.



## నటుడు విజయ్ ఇంటికి

# బాంబు బెదిరింపు

- కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత తాజా పరిణామం
- చెన్నైలోని నివాసం వద్ద భారీ భద్రత ఏర్పాటు
- ఆగంతుకుడి ఆచూకీ కోసం పోలీసుల గాలింపు

**అక్టోబర్09,(నిజం చెప్తుతాం)**
ప్రముఖ తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్ ఇంటికి బాంబు బెదిరింపు రావడం చెన్నైలో తీవ్ర కలకలం సృష్టించింది. భవిష్యత్తులో బహిరంగ సభలు నిర్వహిస్తే ఆయన ఇంటికి బాంబు పెడతామని ఓ ఆగంతుకుడు పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి హెచ్చరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు నీలాంగరైలోని విజయ్ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.



ములుగు జిల్లాలోని 8 గ్రామాలకు

# కేంద్రం బంపరాఫర్

- అత్యధిక సోలార్ ప్యానెళ్లు పెట్టిన గ్రామానికి రూ.కోటి బహుమతి
- 'మోడల్ సోలార్ విలేజ్' పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక
- పీఎం సూర్య ఘర్ యోజనలో భాగంగా అమలు

**హైదరాబాద్,అక్టోబర్09 ,(నిజం చెప్తుతాం)**
తెలంగాణలోని 8 గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం ఓ బంపరాఫర్‌ను ప్రకటించింది. ఏకంగా కోటి రూపాయల బహుమతిని గెలుచుకునే అద్భుత అవకాశాన్ని కల్పించింది. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో చేపట్టిన 'మోడల్ సోలార్ విలేజ్' పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ములుగు జిల్లాలోని ఎనిమిది గ్రామాలను కేంద్రం ఎంపిక చేసింది. ఈ గ్రామాల్లో అత్యధికంగా సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకున్న గ్రామానికి ఈ భారీ నజరానా దక్కనుంది.దేశవ్యాప్తంగా కరెంటు వాడకం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై కేంద్రం దృష్టి సారించింది. ఇందులో భాగంగా 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. తెలంగాణలో రెడ్కో (తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ) ద్వారా ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది.

## ఎన్నికల ప్రక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని

# ముందుకెళ్తున్నాం


- కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు
- కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం
- స్థానిక నాయకులతో అత్యవసరంగా చర్చించి అభ్యర్థులను ఎంపికను పూర్తిచేయాలి
- అభ్యర్థుల జాబితాను తుది రూపమివ్వడంతో పాటు బీ ఫారమ్‌లు వెంటనే జారీ చేయాలి



**హైదరాబాద్,అక్టోబర్09,(నిజం చెప్తుతాం)**
టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన జూమ్ మీటింగ్‌లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. జిల్లాల ఇంచార్జ్ మంత్రులు స్థానిక నాయకులతో అత్యవసరంగా చర్చించి అభ్యర్థులను ఎంపికను పూర్తిచేయాలని ఆదేశించారు. అభ్యర్థుల జాబితాను తుది రూపమివ్వడంతో పాటు బీ ఫారమ్‌లు వెంటనే జారీ చేయాలని సూచించారు. సంబంధిత అభ్యర్థులందరూ నో డ్యూ సర్టిఫికేట్‌లు సమర్పించాలన్నారు.

## ముంబైలో రేసింగ్ బీభత్సం..

- ముంబై వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవేపై అర్ధరాత్రి ఘోర ప్రమాదం
- గంటకు 150 కి.మీ. వేగంతో ప్రయాణిస్తూ అదుపుతప్పిన కారు



ముంబై మహానగరంలో లగ్జరీ కార్ల రేసింగ్ బీభత్సం సృష్టించింది. అత్యంత వేగంతో దూసుకెళ్లిన ఓ పోర్షే కారు అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు నుజ్జునుజ్జు కాగా, డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. నగరంలోని వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవేపై జోగేశ్వరి మెట్రో స్టేషన్ సమీపంలో గత అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

## విశాఖ, గుంటూరు నగరాల్లో ఐటీ దాడులు

### గుంటూరులో కందిపప్పు కమిషన్ ఏజెంట్ వెంకటేశ్వరరావు నివాసం, కార్యాలయాల్లో ఐటీ సోదాలు




**అమరావతి,అక్టోబర్09, (నిజం చెప్తుతాం)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు నగరంలో ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) అధికారులు నిర్వహిస్తున్న సోదాలు రెండో రోజు కూడా కొనసాగాయి. కందిపప్పు కమీషన్ ఏజెంట్ వెంకటేశ్వరరావు నివాసం, కార్యాలయాల్లో అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.



## భారత్‌లో తాలిబాన్ మంత్రి

# పర్యటన

- అధికారిక పర్యటన కోసం న్యూఢిల్లీకి చేరిన ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి
- ఆమిర్ ఖాన్ ముత్తఖీకి స్వాగతం పలికిన భారత విదేశాంగ శాఖ

**న్యూఢీల్లీ,అక్టోబర్09,(నిజం చెప్తుతాం)**
ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీ అధికారిక పర్యటన కోసం గురువారం న్యూఢిల్లీకి చేరుకున్నారు. ద్వైపాక్షిక సంబంధాలు, పలు ప్రాంతీయ అంశాలపై చర్చించేందుకు ఆయన వారం రోజుల పాటు భారతదేశంలో పర్యటించనున్నారు.

## గ్రూప్-1 విషయంలో ప్రభుత్వ తప్పులు ఎండగడతాం

- 15వ తేదీ వరకు నిరసన కార్యక్రమాల నిర్వహిస్తామని వెల్లడి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,అక్టోబర్09,(నిజం చెప్తుతాం)**
తెలంగాణలో గ్రూప్-1 నియామకాల వ్యవహారంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు వరుస ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గ్రూప్-1 అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.ఈ నెల 15న డివిజన్ బెంచ్ వెలువరించబోయే తీర్పు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుందని కవిత పేర్కొన్నారు. అందుకే, ఆ రోజు వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగించేందుకు వివిధ కార్యక్రమాలను రూపొందించినట్లు ఆమె స్పష్టం చేశారు.

# పాదాచారులకు బెంచీలను బహుకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**- మహమ్మద్ అక్బర్ అలీ**

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్09,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కొత్తపేట కాలనీ హనుమాన్ గుడి వద్ద బయో డీజిల్ వెళ్లే రోడ్డు మార్గం నిత్యం ప్రజల రాకపోకలతో రద్దీగా ఉంటుంది.ఈ నేపథ్యంలో పాదాచారులు సేద తీరడానికి సిమెంట్ బెంచీలను బహుకరించారు కాంగ్రెస్ పార్టీ మండలం సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ.ఈ సందర్భంగా కాలనీలో బెంచీలను ఏర్పాటు చేసినందుకు కాలనీవాసులు అక్బర్ అలీ,కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాసమల్ల యాదయ్య,పత్రికా విలేఖరి సింగం కృష్ణ,బోయ నరసింహ్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి స్వామి గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్(సింగర్),చెరుకుపల్లి శివ(యోగి),ఏపూరు శివయ్య,కట్ట శివ,గుజ్జుల బాలయ్య,కిష్టయ్య,కాలనీ వాసులు,తదితరులు,పాల్గొన్నారు.





# ఘోర రోడ్డు ప్రమాదం... హెూంగార్డు దుర్మరణం

రామన్నపేట అక్టోబర్ 9 (నిజం చెపుతాం)
రామన్నపేట పట్టణ కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదంలో హెూంగార్డు దుర్మరణం చెందాడు. మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన ఉపేందర్ చారి రామన్నపేట పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వాహణలో భాగంగా గురువారం తెల్లవారుజామున వాహనాల తనిఖీలు చేస్తుండగా అదే సమయంలో అతివేగంగా వచ్చిన లారీ ఆపకుండా అతని పైకి దూసుకు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు.



# మోగినా మొదటి విడత ఎన్నికల నాగార

మహబూబాబాద్,అక్టోబర్,09, టౌన్ రిపోర్టర్ (నిజ%శీ% న్యూస్)జిల్లాలో మొదటి విడతలో 9 జెడ్పీటీసీ, 104 ఎంపీటీసీ స్థానాలకు జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు...బయ్యారం , చిన్న గూడూరు, దంతాలపల్లి, గార్ల, గూడూరు, మహబూబాబాద్, నరసింహులపేట, పెద్దవంగర, తొర్రూరు మండలాల్లో జెడ్పీటీసీ,ఎంపీటీసీ, స్థానాలకు (554) పోలింగ్ కేంద్రాల ద్వారా ఎన్నికలు..ఉదయం పదిన్నరకు




నోటిఫికేషన్ విడుదల..నేటి నుంచి ఈ నెల అక్టోబర్ 11 వరకు కొనసాగనున్న నామినేషన్ల స్వీకరణ..అక్టోబర్ 12న పరిశీలన, 15వరకు ఉపసంహరణ..అక్టోబర్ 23న మొదటి దఫా ఎన్నికలు, నవంబర్ 11న వెలువడనున్న ఫలితాలు.. వేలువడే అవకాశం,జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకుని సిద్ధంగా ఉంది.

# నగరపాలక పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.. ఎం.ఏ గౌస్

రామగుండం అక్టోబర్ 9,( నిజం న్యూస్) రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, డిమాండ్ చేస్తూ..ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో.. బుదవారం మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు.ఈ మేరకు ర్యాక్ పిక్కర్ కార్మికులతో కలిసి, ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ ఎం.ఏ గౌస్ కార్పొరేషన్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు.అనంతరం అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా..ఎం.ఏ గౌస్ మాట్లాడుతూ... రామగుండం కార్పొరేషన్ లో ఇంటింటికి తిరుగుతూ, చెత్త సేకరణ చేసే ర్యాక్ పిక్కర్ కార్మికుల డివిజన్ లను మార్చుతూ, ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల డివిజన్ లను మార్చే విధానాన్ని మానుకోవాలని, పరిశుధ్య కార్మికులకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ర్యాక్ పిక్కర్లతో రోడ్లను ఊడ్చే పనులను చేయిస్తున్నారని, ఇంటింటి చెత్త సేకరణకే



వాడుకోవాలని డిమాండ్ చేశారు.ర్యాక్ పిక్కర్ కార్మికులపై సూపర్ వైజర్ల యజమాయిషి పెరిగిందని,అది తగ్గించుకొని వారిని మనుషుల్లాగే చూడాలని కోరారు.గతంలో..202 మంది ర్యాక్ పిక్కర్లు పనిచేస్తే ఇప్పుడు125 మంది మాత్రమే పనిచేస్తున్నారని,ర్యాక్ పిక్కర్ల సంఖ్యను కూడా పెంచాలని డిమాండ్ చేశారు.

# రైతులతో కలిసి, ట్రాక్టర్ డ్రైవ్ చేసుకుంటూ.. పొలానికి వెళ్లిన మనాలి ఠాకూర్





రామగుండం అక్టోబర్ 9, ( నిజం న్యూస్)రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వారి సతీమణి మనాలి ఠాకూర్ అంతర్గాం మండలంలోని,పలు గ్రామాలను సందర్శించి,అక్కడి రైతు కూలీలతో భేటీ అయ్యారు.గ్రామాల్లో రైతుల కష్టాలు,వ్యవసాయ పరిస్థితులు,పంటల సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు.రైతులతో కలిసి,పొలాల పనుల్లో పాలు పంచుకుంటూ,వారితో ట్రాక్టర్ నడుపుతూ.. పొలంవైపు ప్రయాణం చేసిన మనాలి ఠాగూర్. అలాగే గ్రామస్థులతో మాట్లాడుతూ,రైతుల సంక్షేమం కోసం శాసనసభ్యులు తీసుకుంటున్న చర్యలను వివరించి,ప్రభుత్వం అందించే పథకాలపై అవగాహన కల్పించారు.రైతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి,వాటికి త్వరిత పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# 'ప్రభుత్వ పాఠశాల భోజనంలో జెర్రీ'

జడ్చర్ల అక్టోబర్9, (నిజం చెపుతాం) బాదేపల్లిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో అక్షయ పాత్ర భోజనంలో ఈరోజు తాడి జెర్రీ వచ్చిందని, విద్యార్థులు అన్నం తినకుండా పడేశారని డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్నం విద్యార్థులు తినేటప్పుడు అన్నంలో పురుగులు రావడంతో ఇబ్బంది పడుతూ తమకు విషయం చెప్పారని తెలిపారు. ప్రతిరోజు ఇలానే పురుగులు వస్తున్నాయని విద్యార్థులు చెబుతున్నారంటూ అధికారుల తీరుపై మండిపడ్డారు.



# రోడ్ సేఫ్టీ అండ్ అవేర్నెస్ లో భాగంగా..విద్యార్థులకు అవగాహన..

రామగుండం అక్టోబర్ 9, (నిజం న్యూస్) రోడ్ సేఫ్టీ అండ్ అవేర్నెస్ లో భాగంగా..ట్రాఫిక్ ఏసిపి సిహెచ్.శ్రీనివాస్ ఆదేశానుసారం గురువారం రోజున,గోదావరిఖని లోని,గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో..సిఐ బీ. రాజేశ్వరరావు మరియు ఎస్ ఐ.జీ. హరి శేఖర్,ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది.స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన సిగ్నల్స్ మరియు హెల్మెట్ ఎందుకు పెట్టుకోవాలి? సీట్ బెల్ట్ ఎందుకు పెట్టుకోవాలి అని పిల్లలకు తెలియజేయడం జరిగింది.ఈ విషయాన్ని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని, తప్పనిసరిగా..ఇంటి నుండి బయటికి వాహనం




తీస్తున్నప్పుడు..హెల్మెట్ తప్పనిసరిగా ధరింప చేయాలని,మీ తల్లిదండ్రులకు ఈ విషయం తెలియజేయాలని,వారు కోరారు.

# పెండింగ్ లో ఉన్న బి.ఏ.ఎస్ నిధులు వెంటనే విడుదల చేయాలి

మహబూబాబాద్, అక్టోబర్,09 టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) గురువారం బి ఏ ఎస్ విద్యార్థులు, పేరెంట్స్ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. మద్దతు తెలిపిన విద్యార్థి, ప్రజా సంఘాలు, పార్టీల నేతలు మహబూబాబాద్ జిల్లా బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఉచితంగా చదువుకుంటున్న విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని బి.ఏ.ఎస్ విద్యార్థులు పేరెంట్స్ కోరారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలలకు చెల్లించాల్సిన బకాయిలు పెండింగ్లో ఉన్నందున పిల్లల్ని పాఠశాలకు యాజమాన్యాలు రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యలోనే విద్యార్థుల చదువు ఆగిపోయే పరిస్థితి ఉన్నందున ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థుల కు న్యాయం చేయాలని కోరారు. బీ.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యార్థులకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడంతో దళిత గిరిజన విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రవణ్ మాట్లాడుతూ... పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను పాఠశాలకు రాకుండా నిలిపివేస్తున్నారని తక్షణమే సమస్యను పరిష్కరించే దిశగా ఉన్నతాధికారులు కృషి చేయాలని తెలిపారు. డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్యప్రకాష్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రిగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకుంటామని చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యంగా కనిపిస్తుందన్నారు ఐదేళ్లుగా పెండింగ్లో ఉన్న బి.ఏ.ఎస్,నిధులను వెంటనే రిలీజ్ చేసి విద్యార్థులకు విద్య అందే విధంగా చూడాలన్నారుఈ కార్యక్రమంలో విద్యార్థి ప్రజా సంఘాలు పార్టీల నాయకులు మాలోత్ శాంతి కుమార్, సాయికుమార్ , మేక వెంకటేష్, ఇసంపల్లి సాయికుమార్, బి ఏ ఎస్ పేరెంట్స్ సిద్ధార్థ, శ్రీను, చారు ఆజాద్, మధు, వెంకటేష్, వెంకన్న, మహేందర్, కృష్ణ, సురేష్, సైదులు, ఉపేందర్, అఖిల, స్వప్న, వీరన్న, శేఖర్, ప్రీతం, మరియా, దివ్య తదితరులు పాల్గొన్నారు.



# జీతాలు లేక మూగజీవుల సేవలో ఇబ్బందులు పడుతున్న 1962 సిబ్బంది

**- "ఆర్థిక బాధలు చుట్టుముట్టినా సేవలో నిలిచిన 1962 సిబ్బంది**

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి అక్టోబర్ 9(నిజం న్యూస్)జిల్లా వ్యాప్తంగా మూగజీవులకు అత్యవసర సేవలు అందిస్తున్న 1962 సంచార పశు వైద్య వాహనాల్లో పనిచేస్తున్న సిబ్బంది గత మూడు నెలలుగా జీతాలు అందక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 1962 నంబర్కు కాల్ చేసిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకునే రెండు వాహనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇవి మేత మేకలు, పశువులకు ఎటువంటి ప్రమాదం వచ్చినా ప్రథమ చికిత్స అందిస్తూ మూగజీవుల ప్రాణాలను కాపాడుతున్నాయి.ఈ వాహనాల్లో ఒక డాక్టర్, పారవెట్, కెప్టెన్, హెల్పర్ %-% ఇలా నలుగురు సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే, వీరికి గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడం వల్ల కుటుంబ పోషణ భారమై పిల్లల చదువుల ఫీజులు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. చాలా మంది అప్పులలో




కూరుకుపోయారు.అయినా కూడా వారు సేవా దృక్పథంతో విధుల్లో కొనసాగుతున్నారు. "జీతాలు క్రమం తప్పకుండా అందితే మరింత బాధ్యతగా, నిర్బంధాల లేకుండా పనిచేయడానికి వీలు ఉంటుంది" అని వారు పేర్కొంటున్నారు.సిబ్బంది ప్రభుత్వం తక్షణం స్పందించి, జీతాల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు

# కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్

గూడూరు ప్రతినిధి అక్టోబర్ 09 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలో లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో ఈ మోసపూరిత కాంగ్రెస్ పార్టీ అసత్యప్రచారాలతో అధికారం లోకి వచ్చి 22 నెలలు అయినా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవటంతో నేడు ప్రజలకి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసి రానున్న ఎలక్షన్లో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ఈ హామీలు ఏమయ్యాయి అని నిలదీయాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు మీ పవిత్రమైన ఓటు కారు గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గూడూరు మండల ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ



జెడ్పిటిసి, ఎంపీపీ,సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.నా


# కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి ఎమ్మెల్యే

రామగుండం అక్టోబర్ 9,(నిజం న్యూస్) ప్రజా పాలనలో.. జరుగుతున్న అభివృద్ధి ప్రతి గడపకు చేరుకోవాలి. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు స్థానిక క్యాంప్ కార్యాలయంలో.. అంతర్గాం,పాలకుర్తి మండలాల ముఖ్య నాయకులు,గ్రామ అధ్యక్షులతో..సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా..ఎమ్మెల్యే మాట్లాడుతూ...రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో..ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని,గ్రామ స్థాయి నుండి,ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలు,ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర వేయాలని,గెలుపు కోసం ప్రతి ఒక్కరూ..అహర్నిశలు కృషి చేయాలని




పిలుపునిచ్చారు.అలాగే,ప్రజలతో ఎప్పటికప్పుడు సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలు విని వెంటనే పరిష్కారం చూపే విధంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. రాబోయే ఎన్నికల్లో..పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు,సమష్టిగా పనిచేయాలని ఆయన నేతలను,కార్యకర్తలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,గ్రామ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్న మరణ వార్త విని తమ్ముడు మృతి



జడ్చర్ల అక్టోబర్ 9 (నిజం చెపుతాం) పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాల కాలనీకి చెందిన వాలుపే సురేంద్రరావు గురువారం మృతి చెందారు వనపర్తి లో నివసిస్తున్న ఆయన తమ్ముడు వాలుపే నరసింహారావు అన్న మరణ వార్త వినగానే కుప్పకూలి మృతి చెందాడు ఈ ఘటనతో ఇరు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి ఈ ఘటనపై ఉమ్మడి జిల్లా బ్రాహ్మణ సంఘం సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు

# ప్రభుత్వ ట్యాంకర్ తో నీళ్లు అమ్ముకుంటున్న అరూర్ గ్రామ కార్యదర్శి

## -అతనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్



వలిగొండ అక్టోబర్ 9 (నిజం చెపుతాం) గ్రామపంచాయతీకి చెందిన ప్రభుత్వ ట్రాక్టర్ తో ప్రైవేటు వ్యక్తులకు నీళ్లు అమ్ముకుంటూ ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేస్తున్న సంఘటన అరూరు గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామపంచాయతీ కార్యదర్శి పై అధికారులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అరూర్ గ్రామానికి చెందిన ప్రైవేటు వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా నీళ్లను అమ్ముకుంటున్నాడు. విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ ను వివరణ కోరగా మాకు నిధులు లేకపోవడంతో నీటిని అమ్ముకుంటున్నామని, అడగడానికి మీరు ఎవరని దురుసుగా సమాధానం ఇవ్వడం జరిగింది. ప్రైవేటు వ్యక్తులకు నీళ్లు అమ్ముతున్న గ్రామపంచాయతీ సెక్రటరీ పై ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఓట్ చోర్- గద్దీ చోడ్ సంతకాల సేకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే ఐలయ్య



ఆలేరు అక్టోబర్ 9 (నిజం చెపుతాం) యాదగిరిగుట్టలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు,ఎంపీ రాహుల్ గాంధీకి మద్దతుగా "ఓట్ చోర్ %-% గద్దీ చోడ్" సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న, డీసీసీ అధ్యక్షులు అన్నెం సంజీవరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీలం పద్మ మాట్లాడుతూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబా,రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆదేశాల మేరకు సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ఓటు చోరీ ప్రజల భవిష్యత్తును దోచుకోవడమేనని,ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే ఈ ఉద్యమం లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ప్రజల ఓటు హక్కు పవిత్రమైనదని, దాన్ని దొంగిలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానపరుస్తున్నట్టేనని నీలం పద్మ హెచ్చరించారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగంతో ప్రజల నిర్ణయాన్ని తిరగరాస్తోందని, బోగస్ ఓటింగ్, మద్యం, డబ్బు పంపిణీ వంటి చర్యల ద్వారా ఎన్నికల్లో గెలుస్తోందని ఆమె విమర్శించారు.ప్రతి ఓటు విలువైనదని, "మీ ఓటు %-% మీ సర్వం" అన్న నినాదంతో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.నీలం పద్మ,దేశంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీ ద్వారానే మూడోసారి అధికారంలోకి వచ్చిందని విమర్శిస్తూ,రాబోయే రోజుల్లో ప్రజల ఆదరణ కాంగ్రెస్‌పార్టీకే ఉ ంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేంద్ర రెడ్డి, మార్కెట్ చైర్మన్ చైతన్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జాల వనజ, మండల పార్టీ అధ్యక్షులు రేణుక, ఝాన్సీ, కళ విజయలక్ష్మి, జిల్లా, మండల కమిటీ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పరుశవేదిశ్వరా స్వామి ఆలయంలో పూజ కార్యక్రమం



జజడ్చర్ల అక్టోబర్ 9 (నిజం చెపుతాం) జడ్చర్ల నవజ్యోతి కళా నిలయం వారి పౌరణిక నాటకం, కల్యాణ మండోదరి రచన తడకమళ్ల రామచందర్ సమక్షంలో శ్రీ పరుశవేదిశ్వరా స్వామి క్షేత్రంలో పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో రచయిత వారి బృందం, బాధిమి శివకుమార్ , కరకల కృష్ణారెడ్డి మంచన విట్టలయ్య అలంపల్లి మనోహర్, నటులు సంపంగి కృష్ణా మరియు ఇతర కళాకారులు పాలుగోన్నారు...

# గ్రామ అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ఆది కర్మయోగి అభియాన్


– కోరపల్లిలో నిర్వహించిన గ్రామసభ



నిజం న్యూస్ అల్లూరి జిల్లా జీ కే వీధి మండలం అక్టోబర్ 9, గ్రామ అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ఆది కర్మయోగి అభియాన్ తోనే సాధ్యమని రింతాడ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి అన్నారు.ఈ నేపథ్యంలో గురువారం రింతాడ పంచాయతీ, కోరపల్లి గ్రామంలో గ్రామసభ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. పంచాయతీలో రెండో విడతలో ఎంపిక కాబడిన 5 గ్రామాలలో ఆది కర్మ యోగి గ్రామసభలలో భాగంగా కొరపల్లి గ్రామంలో నిర్వహించి, గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామ అవసరాలు తెలుసుకొని గ్రామ అభివృద్ధి ముసాయిదాను తయారు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పంపనున్నామన్నారు. ఆదివాసుల అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి కృషి చేస్తామని సర్పంచ్,కార్యదర్శి, ఉపసర్పంచ్ ప్రసంగిస్తూ ప్రజలకు జీఎస్టీ పన్నుల తగ్గింపు,పారిశుద్ధ్యం, త్రాగునీటి,పౌష్టికాహారం, బాల్య వివాహాలు వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఎంపీటీసీ కిల్లో ఈశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్,సచివాలయం సిబ్బంది,ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్,పీసా ఉపాధ్యక్షులు కొయ్యం ఇమ్మానుయేల్(సిద్దు),పీసా కార్యదర్శి గెమ్మెలి యేసు,తడి- పొడి చెత్త రిసోర్స్ పర్సన్ బ్రహ్మాజీ పడాల్,గ్రామ పెద్దలు లోత పెద్దబాయి,లోత చందరావు,వంతల లక్ష్మణరావు,త్రినాధ్,కొర్రా మోహన్ రావు,గేమ్మిలి మల్లేశ్వరరావు,రాజారావు, ముర్ల బుజ్జిబాబు,వరుణ్, లక్కీ మరియు ఆశ వర్కర్లు. అంగన్వాడి సిబ్బంది. కాకరపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో చేరికలు

## - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన దశరథ్ నాయక



నిజం చెపుతాం అక్టోబర్ 09 (కడ్తాల్ )తెలంగాణలో అధికారం చేజించుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు, దొంగ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. గురువారం, కడ్తాల్ మండల కేంద్రంలో గడ్డమీద తండకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు సీనియర్ నాయకులు విస్లావత్ అమృ నాయక్ నిన్న దశరథ్ నాయక్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. బి ఆర్ ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శమైతే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ పథకాలను తుంగలో తొక్కేసిందని మండిపడ్డారు. కెసిఆర్ తెలంగాణను అభివృద్ధి చేసిన తీరుపట్ల ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరడం చూస్తుంటే జరగబోయే స్థానిక ఎన్నికల్లో విజయం సాధించినట్లే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ హరిచంద్ శ్వేతాబునాథ్ మాజీ ఎంపీపీ సువాలి పంతు నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు రమేష్ నాయక్ ఎల్లా గౌడ్ శ్రీను మహేష్ మల్లేష్ కిషన్ పాండు అంజద్ సరియా రవి దశరథ్ జైపాల్ జగన్ మల్లేష్ గ్రూప్ మదన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి సామాన్లు తయారీలో విక్రయములో భద్రతా చర్యలు పాటించాలి.



కాకినాడ, అక్టోబర్ 9 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ మండల రెవెన్యూ అధికారి తాసిల్దార్ ఎస్ ఎల్ ఎన్ కుమారి మాట్లాడుతూ ఈనెల 20వ తారీఖున దీపావళి సందర్భంగా తయారీదారులు దీపావళి సామాన్లు తయారు చేసే విధానంలో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని భద్రత ప్రమాణాలు పాటించాలని ప్రతి ఒక్క కార్మికుడి బాధ్యత వ్యక్తిగతంగా ఎలాంటి ప్రాణ నష్టం గానీ ఆస్తి నష్టం గానీ జరగకుండా తయారీదారులు అన్ని జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా తయారీదారులకు భద్రతా ప్రమాణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారని ,కలెక్టర్ వారి సూచనలు మేరకు ప్రస్తుతం రూరల్ మండలంలో ఉన్నటువంటి ముగ్గురు తయారీదారులను దీపావళి సామాన్లు తయారు చేయుట నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తదుపరి కలెక్టర్ వారి ఆదేశాల మేరకు వారికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. తయారీదారులు రెవెన్యూ పోలీస్ అగ్నిమాపక సిబ్బంది విద్యుత్ సిబ్బంది తదితర అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు తాత్కాలిక బాణాసంచా అమ్మకందార్లు నిర్దేశించిన పరిమాణము ప్రకారం మాత్రమే పిలుడు పదార్ధములను విక్రయ కేంద్రములో ఉంచవలెను అని అంతకంటే ఎక్కువగా నిల్వ ఉంచినచో బాణాసంచా విక్రయ కేంద్రములో చెక్క లేదా ఆస్బెస్టాస్ తో చేసిన షెడ్స్ ఉండాలి అని, తాత్కాలిక బాణాసందా అమ్మకందార్లు నందు ఎలక్ట్రికల్ వైర్లు ఇన్సులేట్ చేసినవి పైపుల ద్వారా ఏర్పాటు చేసి, ఎటువంటి స్పార్క్ లు ఏర్పడకుండా క్వాలిఫైడ్ ఎలక్ట్రిషియన్ ద్వారా వైరింగ్ చేయించవలెనని, తాత్కాలిక బాణాసందా అమ్మకందార్లు సదరు ప్రదేశములో ఫస్ట్ అయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని, వ్యాపార ప్రదేశము వద్ద సంబంధిత ప్లాన్ ఫ్లెక్సీ ను మరియు పొగ త్రాగుట నిషేదించి పొగ త్రాగరాదని బోర్డులు ఉండాలని మందుగుండు సామాగ్రి ట్రాన్స్-పోర్ట్ మరియు అమ్మకముల సమయములో ప్రమాదములు జరగకుండా మరియు ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, అనుకోని పరిస్థితులలో ప్రమాదములు జరిగినట్లైతే, ప్రభుత్వం వారు తీసుకొను క్రిమినల్ మరియు సివిల్ చర్యలకు బాధ్యత వహించాలని తెలియచేసియున్నారు. ముఖ్యముగా లైసెన్స్ పొందిన తరువాత మాత్రమే
దీపావళి సామాగ్రి నిల్వ ఉంచాలని, లైసెన్స్ పొందకుండా నిల్వ ఉంచినట్లయితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించి యున్నారు. అదేవిధముగా తయారీ కేంద్రములలో మరియు అమ్మకం జరుపు బాణా సంచా కేంద్రములలో సిబ్బంది సమాచారము ఖచ్చితం గా తెలియపరచవలెనని వృద్ధులు, వికలాంగులు, బాలలు బాణాసంచా తయారీ కేంద్రములలో ఉండకుండా చూడవలెనని ప్రతి కార్మికునికి ఇన్సూరెన్స్ చేయించాలని ఆదేశించియున్నారు. ఈ సమావేశములో పాల్గోన్నారు.

# చిత్తమామిడి గ్రామంలో ఆది కర్మయోగి అభియాన్ అనే కార్యక్రమం




నిజం న్యూస్ అల్లూరి జిల్లా. జీ కె వీధి మండలం అక్టోబర్ 9, సంకడా గ్రామపంచాయతీకి చెందిన చిత్తమామిడి గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్. మరియు ఆది కర్మయోగి అభియాన్ ఆది సేవా కేంద్రం కార్యక్రమాలు చిత్తమామిడి డింగిరాయి గోవాడ కుమ్మరపల్లి గ్రామాలలో సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ మరియు ఆది కర్మయోగి అభియాన్ ఆది సేవా కేంద్రం సర్పంచ్ నాగులమ్మ అధ్యక్షతన పంచాయతీ సెక్రెటరీ జ్యోతి రాణి నోడల్ ఆఫీసర్గా ఈ యొక్క కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి కూటమి నాయకులైన జికే వీధి మండల మాజీ సెక్రెటరీ మామిడి నాగేంద్ర గ్రామ కమిటీ అధ్యక్షులు దేశ గిరి. గోవిందరావు పెసా. ఉపాధ్యక్షులు స డ్డ.బొజ్జు పడాల్. దే శ గిరి. సంజీవరావు డొంబోరి చిట్టిబాబు వంతల కృష్ణ లోత గంగరాజు నోడల్ ఆఫీసర్గా ఎస్ కైలాస్పతి. నోడల్ ఆఫీసర్గా వీఆర్వో. వర ప్రసాదగారు. సర్వేరు ఏలియా గ్రామ పెద్దలు మూడు గ్రామాల ప్రజలు ఈ యొక్క కార్యక్రమాలలో పాల్గొన్నారు

# మద్యం షాపుల లైసెన్స్ పొందేందుకు దరఖాస్తుల స్వీకరణ



గండిపేట్, అక్టోబర్ 09 (నిజం చెపుతాం): ధూల్ పేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2025%-%2027 సంవత్సరానికి మద్యం షాపుల నిర్వహణకు లైసెన్స్ పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ధూల్ పేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జె. మధుబాబు ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1 నుండి ప్రారంభమయ్యే రిటైల్ మద్యం షాపుల నిర్వహణకు కొత్త లైసెన్సులను పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. 21 సం వత్సరాల కంటే ఎక్కువ వయసు కలిగినవారు ఎవరైనా ఆసక్తి కలవారు మూడు లక్షల రూపాయలు (నాన్ రిఫండబుల్) డీడీ, చలనా చెల్లించి ఈ నెల18 వ తారీకు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. షాపు కేటాయింపు పొందిన వారికి లైసెన్సు రెండేళ్ల పాటు చెల్లుబాటు అవుతుందన్నారు. గతంలో ఉన్న 12 మద్యంషాపులను 11 కు తగ్గించినందువల్ల వ్యాపారం మరింత పెరిగే అవకాశం ఉ న్నందువల్ల ఈసారి పోటీ ఎక్కువగా ఉ ంటుందని తెలిపారు. మద్యం పాలసీలో దుకాణాలకోసం తమ దరఖాస్తులను సంబంధిత డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, హైదరాబాద్ మరియు కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించిన మద్యం దుకాణాల దరఖాస్తులు నాంపల్లిలోని అబ్కారీభవన్ లో నాలుగో అంతస్తులో స్వీకరించబడతాయని వివరించారు. అక్టోబర్ 11న రెండవ శనివారం కూడా వైన్ షాప్స్ అప్లికేషన్స్ తీసుకోబడుతుందని తెలిపారు.

# కాంగ్రెస్ గూటికి చేరిన అమర్య నాయ క్,దశరథ నాయక్

## కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టి పి సి సి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



నిజం చెబుతాం అక్టోబర్ 09 (కడ్తాల్) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు దశరథ నాయక్ తెలిపారు. అదే విధంగా ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వార్డ్ నెంబర్ గా పలుమార్లు పనిచేసిన ఇస్లావత్ అమృనాయక్ కాంగ్రెస్ వాదినేనని గడ్డమీది తండ మాజీ వార్డు సభ్యులు అమర్య నాయక్ పేర్కొన్నారు. గురువారం డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉ పాధ్యక్షులు నేనావత్ బిక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సభవత్ బిచ్య నాయక్ గార్ల సమక్షంలో గడ్డమీది తండా గ్రామ పంచాయతీ ఎలుగురాళ్ళ తండా కు చెందిన ఇస్లావత్ దశరథ్ నాయక్,ఇస్లావత్ అమర్య నాయక్, మైసిగండి వాసులు ఇస్లావత్ శ్రీను నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టి పి సి సి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు కలిగే విధంగా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు చేస్తూ అన్ని వర్గాలను సమచిత న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందరూ వెన్నుదన్నుగా నిలవాలని శ్రీనివాస్ గౌడ్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో చేగురి వెంకటేష్ హీర సింగ్ నాయక్ రామకృష్ణ జగన్ గౌడ్ లక్ష్మయ్య స్టాలిన్ కిషన్ కిషన్ నాయక్, పంత్య నాయక్, శంకర్, బిక్షపతి, రామచంద్రనాయక్,శబ్బు, తులసి రామ్ నాయక్,బోణి శంకర్, చత్రు, సుధీర్, సాయికుమార్, ఆంజనేయులు, శివ మురళి,సాయి రమేష్ సృజన్ తదితరులు పాల్గొన్నారు

# 11న అంగరంగవైభవంగా రాయదుర్గంలో మల్కంచెరువు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట..





శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలోని మల్కం చెరువు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట 09వ తేదీ గురువారం నుండి11వ తేదీ శనివారం రోజు వరకు అంగరంగ వైభవంగా పూజలు జరుగుతాయి. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేద శాస్త్ర పండితులచే అంగరంగ వైభవం గా నిర్వహిస్తారని గ్రామస్తులు తెలిపారు. కావున గ్రామస్తులు, పెద్దలు, చిన్నలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులై ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వుండేలా అమ్మవారి ఆశీస్సులు పొందే అదృష్టం నోచుకోగలరని రాయదుర్గం బస్తీ ప్రజలు కోరుతున్నారు. అలాగే అమ్మ వారి ఆలయ నిర్మాణం కోసం కృషి చేసిన ఆర్డీవో, కలెక్టర్, ఎం ఆర్. ఓ పోలీసు ఉన్నత అధికారులు, సిబ్బంది కి ఈ సందర్భంగా రాయదుర్గం ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. రాయదుర్గం నందు నూతనంగా నిర్మితమైన దేవాలయంలో, 10-10-2025 శుక్రవారం ఉదయం 6 గం.ల సాయంత్రం పూజా శయ్యాది వాసం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ జరుగును. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర, దక్షిణాయము, శిరదృతువు ఆశ్వయుజ బహుళ పంచమి శనివారం రోహిణి నక్షత్రయుక్త వృచ్చిక లగ్నమందు 11-10-2025 ఉ. 9.05 ని.లకు శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్ట జరుపబడును ఈ దైవ కార్యక్రమం నందు భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కాగలరు అని రాయదుర్గం వాస్తవ్యులు తెలిపారు. 11-10-2025 శనివారంఉదయం 6 గంటలకు గణపతి పూజ,మండప పూజ, హోమం,శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనం అభిషేకం,హారతి,అర్చన,నివేదన,మంత్రపుష్పం పూర్ణాహుతి హోమం,తీర్థప్రసాద వితరన 4 గంటలకు బోనాల కార్యక్రమం జరుగుతుంది. గణపతి పూజ, మండప పూజ, హోమం, ద్విధివాసం, హోమం, పుష్పాదివాసం హోమం ఫలాదివాసం హోమం, హారతి తీర్థప్రసాద వితరణ లో భక్త మహాశయులు పాల్గొనీ విజయవంతం చేయవలసింది గా రాయదుర్గం వాస్తవ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

# పద్మ విభూషణ్ రతన్ టాటా మొదటి వర్ధంతి సందర్భంగా సదస్సు...




గండిపేట్, అక్టోబర్ 09 (నిజం చెపుతాం): భారత పారిశ్రామిక రంగానికి కాదు ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ టాటా ఆదర్శంగా నిలిచారని, దేశ క్షేమము ప్రజలకే నా మొదటి ప్రాధాన్యత అన్న మహోన్నత వ్యక్తి రతన్ టాటా అని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం అన్నారు. రతన్ టాటా ప్రధమ వర్ధంతి సందర్భంగా గురువారం మెహిదీపట్నం సెంటెన్స్ మహిళా (ఆటోనమస్ ) ఆడిటోరియంలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విలువలు మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దర్శనికుడు అని, దేశాభివృద్ధి ప్రజా శ్రేయస్సు ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా టాటా గ్రూప్ సంస్థను దశాబ్దాలుగా అదే నిబద్ధతతో నిర్వహించిన రతన్ నావల్ టాటా చిరస్మయమని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ ఏ. పాట్రిక్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయిందని ప్రతి తరానికి ఆదర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. లాభా పేక్ష లేకుండా ఎన్నో పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగ విప్లవం సృష్టించిన పారిశ్రామికవేత్త రతన్ టాటా అని దేశం కోసం ప్రజల కోసం పనిచేసిన పారిశ్రామిక దిగ్గజ అని అన్నారు. సెంటెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఏ విజయ రాణి ప్రసంగిస్తూ భారతీయుల గుండెల్లో చెరగని ముద్రవేసిన గొప్ప వ్యాపారవేత్త, నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం రతన్ టాటా అని అన్నారు. శ్రీ దుర్గా సెక్యూరిటీ మరియు మ్యాన్ పవర్ కన్సల్టెంట్ రాష్ట్ర సమన్వయకర్త పవలేయ్ బాలకిషన్ మాట్లాడుతూ రతన్ టాటా కేవలం వ్యాపార చిహ్నం మాత్రమే కాదని దయ, ప్రేమ,కరుణ,స్నేహశీలత మరియు సమగ్రతకు చిహ్నం అని అన్నారు. సెంటెన్స్ మహిళా కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ అధినేత హెచ్ ఓ డి మహిత దావల స్వాగతం ఉపన్యాసం చేస్తూ రతన్ టాటా పారిశ్రామికంగా తాను ఎదుగుతూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. టిసిసి చీఫ్ కోఆర్డినేటర్ మహమ్మద్ ఆక్తేర్ షరీఫ్, డాక్టర్. శ్రీకల, కుమారి జయనబ్ ఫాతిమా,షేక్ సానియా, కోఆర్డినేటర్లు జి వేణుగోపాల్, బిచ్చు కారి సూర్య, కుమారి జయనబ్ ఫాతిమా, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఘనంగా గ్యార్వి లోపాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 09 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం 106 డివిజన్ పరిధిలోని లింగంపల్లి గ్రామన్ని గ్యార్వి సందర్భంగా దర్గాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ మాదిరి తెలంగాణలో కూడా ఆటో క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలి

## - సిపిఐ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



పాలక వీడు అక్టోబర్ 9 నిజం చెపుతాం న్యూస్ గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఏపీ మాదిరిగా తెలంగాణలో కూడా ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ లను యజమానులను ప్రభుత్వ ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు ఎన్నికల సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు ఆటో డ్రైవర్లకు మరియు క్యాబ్ డ్రైవర్ల కు జీవిత భద్రత కల్పిస్తామని నేటి ప్రభుత్వం వాగ్దానం చేసి ఉన్నదని కానీ అట్టి వాగ్దానాన్ని విస్మరించడం వల్ల రాష్ట్ర లోని ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ల జీవన పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నదని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ఆయన గుర్తుచేశారు ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ%శీ% అనేక వాగ్దానాలు చేసినదని గత ప్రభుత్వాధినేత మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిందనే వాతావరణం కనిపిస్తున్న నేపథ్యంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం కోసం తగు చర్యలు చేపట్టాలని ముఖ్యంగా మహిళలకు 2500 ఇస్తామని విద్యార్థినులకు ఎలక్ట్రికల్స్ స్కూటీ ఉచితంగా అందిస్తామని 57 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి నెలకునాలుగు వేల పింఛన్ అందిస్తామన్న అనేక వాగ్దానాలు పెండింగ్లో ఉన్నాయని అయితే ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకుంటున్న నేపథ్యంలో కనీసం ఒక్కటొక్కటిగా నైనా ప్రభుత్వాది నేతలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసే దిశగా ప్రయాణం కొనసాగిస్తే అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మేలు కలిగేలా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు ఎన్నికల వ్యూహకర్తలు అనేక సూచనలు చేస్తారని వాటిని పరిగణలోకి తీసుకొని అలవిమాలిన వాగ్దానాలు చేస్తే మొదటికే మోసం వస్తుందని విషయాన్ని అన్ని పార్టీల నాయకులు గమనంలో ఉంచుకోవాలని.....కేరళ ప్రభుత్వం మాదిరిగా పరిపాలన కొనసాగిస్తే ప్రజలకు చేరువవుతుంది తప్ప, తప్పుడు వాగ్దానాలతో కొందరిని కొంతకాలం మోసం చేయవచ్చు కానీ అందరినీ ఎల్లకాలం మోసం చేయలేమనే విషయాన్ని బూర్జువా పార్టీలు గమలలో ఉంచుకోవాలని ఆయన హితవు పలికారు

# స్థానిక ఎన్నికలను హైకోర్టు అడ్డుకోవడం బాధాకరం



హుజూర్ నగర్ సెప్టెంబర్ 9 నిజం చెబుతాం న్యూస్ బీసీ నేత ధనుంజయ నాయుడు హైకోర్టు ఎన్నికలకు తాత్కాలికగా హైకోర్టు స్టే విధించడం బాధాకరమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. గురువారం నాడు ఆయన హుజూర్ నగర్ లోని బీసీ కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గత అనేక దశాబ్దాలుగా బీసీలకు సరైన రాజకీయ ప్రాధాన్యత లేని గ్రహించి బీసీ సంఘాలు చేసిన అసమాన పోరాటాల వల్ల దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ బిల్లు ఆమోదించి గవర్నర్కు రాష్ట్రపతికి ఆమోదల కోసం పంపితే అట్టి బిల్లును గత 6 నెలలుగా తొక్కి పట్టి బిల్లు ఆమోదం పొందకుండా షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా బిజెపి పార్టీ బీసీలకు తీరని అన్యాయం చేసిందని బిజెపి చేసిన ఈ మోసపూరిత చర్య వల్ల బీసీలు ఎంతగానో నష్టపోయారని అందుకు బిజెపి తగు మూల్యం చెల్లించుకునే రోజు తొందరలోనే ఉందని ఆయన వ్యాఖ్యానించారు బిజెపి పార్టీ కులగణన కు వ్యతిరేకంగా గత 11 సంవత్సరాలుగా వ్యవహరిస్తూనే ఉందని నేడు తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లులకు చట్టబద్ధత కల్పించకుండా బీసీలను అన్యాయానికి గురి చేసిందని బిజెపి పార్టీ పచ్చి బీసీ వ్యతిరేక పార్టీ అనే నిజాన్ని బీసీ జాతి యావత్తు గ్రహించాలని కొంతమంది బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యులు విషయాన్ని వక్రీకరించేందుకు తెగ తాపత్రయపడుతున్నారని సందెకాడ ఒక పార్టీలో పొద్దటి పూట మరొక పార్టీలో ఉంటూ కోట్లాది రూపాయల డబ్బు సంపాదిస్తూ బీసీలను అడ్డం పెట్టుకొని కోట్లకు పడగెత్తిన అలాంటి ఊసరవెల్లులను నడి బజారులో బట్టలు ఊడదీసి తిప్పుతామని ఆయన హెచ్చరించారు బీసీలను నిలువునా మోసం చేసిన బిజెపి పార్టీ నుంచి తక్షణమే ఆ రాజ్యసభ సభ్యుడు రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలని లేదా నోరు మూసుకుని కూర్చోవాలని ఆయన హితవు పలికారు త్వరలోనే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు

# హుజూర్నగర్ మండల బిఆర్ఎస్ పార్టీ సమావేశం



హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 8 నిజం చెపుతాం న్యూస్ రూరల్

హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి కొప్పులు సైదిరెడ్డి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి అధ్యక్షతన జరిగిన బి ఆర్ ఎస్ హుజూర్నగర్ మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హుజూర్నగర్ నియోజకవర్గ కన్వీనర్ ఒంటెద్దు నరసింహారెడ్డి హాజరై వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బాకీ కార్డు బ్రోచర్ వారి చేతుల మీద ఆవిష్కరించి ఇంటింటికి తిరుగుతూ బాకీ కార్డు పంచుతూ ప్రచారం చేయడం జరిగింది స్థానిక సంస్థ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి ఐకమత్యమే మహాబలం కలిసికట్టుగా పని చేస్తే విజయం తథ్యం కేసీఆర్ సంక్షేమ పథకాలను రేవంత్ అమలుకాని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అసమర్థ కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాలకు అన్యాయం జరుగుతుంది కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసిగి చెందారు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు స్థానిక సంస్థ ఎన్నికలలె పునాదులు కావాలి ప్రతి కార్యకర్త పార్టీకి అండగా ఉంటూ అధైర్య పడకండి కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు420 హామీలతో ప్రజలను నట్టేట ముంచింది ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గం నుంచి గెలిచి మంత్రి ఆయన ఈ నియోజకవర్గంలో ప్రత్యేక గ్రామానికి వెళ్లి మీరిచ్చిన 6 గ్యారంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ అయినా నెరవేరింది అని అంటే నువ్వు ఏ శిక్ష వేసినా నేను రెడీ అమలు కాలేదు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ కె.ఎల్ రెడ్డి షేక్ అలీ మాజీ సర్పంచులు పత్తిపాటి రమ్య నాగరాజు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గువ్వల వీరన్న మాజీ ఎంపీటీసీ చీకురు రాజారావు పల్లె నాగిరెడ్డి మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి అద్దంకి సైదేశ్వర రావు కిత ధనమూర్తి మాజీ వైస్ ఎంపీపీ మల్లేపల్లి వీరబాబు మాజీ పిఏస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు మండల సోషల్ మీడియా తోట భిక్షం టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కట్ట సతీష్ మాడుగుల పరశురాం సామల మట్టారెడ్డి వుస్థల లింగారెడ్డి మల్లేపల్లి నరసింహారావు గోలి శ్రీను నాగేశ్వరరావు మట్టయ్య నారాయణ చింతకుంట శీను గ్రామ పార్టీ అధ్యక్షులు జింకల శ్రీనివాస్ గుండు సైదులు హుస్సేన్ మియా బ్రహ్మారెడ్డి కృష్ణమోహన్ నరసింహారావు నరసింహ యాదవ్ ముజీబ్ వెంగళరావు గురువారెడ్డి శీను మండల యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య శ్రీనివాస్ వెంకట్ రెడ్డి మరియు వివిధ గ్రామ నాయకులు గోపాల్ సైదులు సుందర్ కాంతారావు వీరబాబు ఉదయ భాస్కర్ సురేందర్ రెడ్డి భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తప్పుడు అరోపణలు సంహించబోను..

చర్ల అక్టోబర్ 9(నిజం చెపుతాం) తన పేరు ప్రస్తావిస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తే సంహించబోనని సదరు వ్యక్తిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చెయ్యనున్నాట్లు చర్లకు చెందిన ప్రముఖులు పరుచూరి రవీంద్ర బాబు పేర్కొన్నారు..... ఇందులో భాగంగా గురువారం ప్రకటన విడుదల చేశారు....పలు దినపత్రికల్లో నా పేరును ప్రస్తావిస్తూ ఒక వ్యక్తి చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు..... భద్రాచలం ఎమ్మెల్యే పీఏ పేరుతో తన పేరు ముడిపెట్టి పిర్యాదు చెయ్యడం ఖచ్చితంగా తప్పుడు ఆరోపణ, బ్లాక్ మెయిలింగ్ వ్యవహారమే అన్నారు... ఆర్ కొత్తగూడెం,దానవాయి పేట,తేగడ గ్రామాల్లోని ఇసుక సొసైటీలతో కానీ ఎమ్మెల్యే పీఏ తో కానీ నాకు ఎటువంటి ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధాలు లేవని పేర్కొన్నారు.తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తికి ఎమ్మెల్యే పీఏ నవాబు అనే వ్యక్తికి ఆర్థిక పరమైన లావాదేవీలున్న ఘర్షణలు ఉన్న వారిరువురు తేల్చుకోవాలని కానీ ఎటువంటి సంబంధం లేని నా పేరును ఇరికించి బ్లాక్ మెయిలింగ్ దందాకు పాల్పడవద్దని హెచ్చరిస్తున్నట్లు పేర్కొన్నారునాపై తప్పుడు పిర్యాదు చేస్తూ వాట్సప్ గ్రూపులో పలువురికి నా గురించి తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్న వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్లో మరియు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.సదరు వ్యక్తిపై న్యాయ పరంగా కోర్టుకు వెళ్ళనున్నట్లు తెలిపారు...

# హెూటల్లో కొండ చిలువ ప్రత్యక్షం..



చర్ల అక్టోబర్ 9 (నిజం చెపుతాం) చర్ల మండల కేంద్రం లో గల ఉష ఫ్యాన్సీ పక్కన ఉన్న గండేపల్లి నాగేశ్వరరావు హెూటల్లో కొండ చిలువ ప్రత్యక్షమైంది. దాని చూడడానికి ప్రజలు తండోపతండాలుగా అక్కడికి తరలి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్సై నర్సిరెడ్డి ఫారెస్ట్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని ఫారెస్ట్ శాఖకు చెందిన కార్తీక్ ధైర్య సాహసం చేసి దానిని పట్టుకొని అటవీ ప్రాంతానికి తరలించారు..కార్తీక్ ధైర్యసహసానికి పలువురు అతనిని అభినందించారు.

# నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన నీలోఫర్ ఆస్పత్రి సూపరిటెండెంట్ విజయ్ కుమార్...



గండిపేట్, అక్టోబర్ 09 (నిజం చెపుతాం): ఇటీవల టీఎన్జీవో నీలోఫర్ హాస్పిటల్ నూతన కార్యవర్గం ఏర్పాటు కావడంతో నూతన కార్యవర్గానికి నీలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ్ కుమార్ సన్మానించారు. టీఎన్జీవో నీలోఫర్ హాస్పిటల్ యూనిట్ నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా ఎస్. గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడిగా జి. శ్రీనివాస్, కార్యదర్శిగా ఈజే. జోయల్, సంయుక్త కార్యదర్శిగా జి. జనార్ధన్, కోశాధికారిగా కే. జగన్ మోహన్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా సరిత, ఈసీ సభ్యులుగా మోఘన జాదవ్, మహమ్మద్ అబ్దుల్ అజీజ్ ఇర్ఫాన్, కే. పృథ్వీరాజ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం నూతన కార్యవర్గానికి ఆసుపత్రి సూపరిటెండెంట్ విజయ్ కుమార్ సన్మానించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గ్రూప్ -1 నియామకాల్లో అవకతవకలపై జాగృతి పార్టీ అధ్యక్షురాలు కవిత అభ్యర్థులతో భేటీ



సోమాజిగూడ, అక్టోబర్ 9(నిజం చెప్తాం): గ్రూప్ -1 నియామకాల్లో అవకతవకలపై రౌండ్ టేబుల్ సమావేశం లో జాగృతి పార్టీ అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ గ్రూప్-1 విషయంలో ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు చాలా కార్యక్రమాలు చేయనున్నట్లు. 15వ తారీఖున డివిజన్ బెంచ్ తీర్పుపై విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉన్నందున. 15వరకు పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. నిన్న విద్యార్థి అమరవీరులకు నివాళ్ళు అర్పించి వారి సాక్షిగా పోరాటం ప్రారంభించామని. ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తిచూపేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశానని, గ్రూప్ -1 విషయంలో నోటిఫికేషన్ ఇచ్చిన నాటి నుంచి రిజల్ట్స్ వచ్చే వరకు అడుగడుగునా తప్పులు జరిగాయని. ఆ తప్పులను నేను మండలిలో కూడా ఎత్తి చూపాను. అయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ తప్పులను ఎండగట్టాల్సిన అవసరముంది. ప్రభుత్వం చేసిన తప్పులను ఎండగట్టటంలో మీడియా చాలా సహకరిస్తోంది. వారి ఒత్తిడి కారణంగానైనా ప్రభుత్వం కొంచెమైనా బుద్ధి తెచ్చుకోవాలి. ఇప్పుడు ఇచ్చినటువంటి ఉద్యోగాలు రద్దు చేసి...మళ్లీ రీ ఎగ్జామ్ పెట్టుదని భావిస్తున్నట్లు అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో చేసిన తీర్మానాన్ని గవర్నర్ కు, సీఎంకు పంపిస్థానాని. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు విద్యార్థులకు జాగృతి భరోసా ఉంటుందని హామీ ఇస్తున్నానని తెలిపారు. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ కూరపాటి శ్రీను: 563 మంది అభ్యర్థుల కోసం మేము పోరాడుతున్నాం, అభ్యర్థులకు అన్యాయం జరుగుతుంటేనే కదా మేము మాట్లాడతున్నాం. అంగవైకల్యం ఉన్న వారికి ఉన్న చిత్తశుద్ధి కూడా టీజీపీఎస్సీకి లేదనీ. అసలు హాల్ టికెట్ పక్కనే పేర్లు ఇవ్వటానికి సమస్య ఏంటీ? దీనికి కూడా ఆర్టీఐ అప్లికేషన్ వేయాలా? దీనికి ఆధారాలు ఏవీ అని కాంగ్రెస్ నాయకులు అడుగుతున్నారు. విద్యార్థులకు రావాల్సిన ఉద్యోగాలను అమ్ముకున్నారు. వీటిపై నిగ్గు తేల్చాల్సిన అవసరముంది. నిరుద్యోగి ఉద్యోగం విషయంలో కోర్టు కేసు వేయాలంటే ఆర్థికంగా విద్యార్థులకు సాధ్యం కాదు. రాజకీయ పార్టీలు నిరుద్యోగుల తరపున లీగల్ సెల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నామనీ అన్నారు. రిజర్వేషన్లను రద్దు చేసే విధంగా ఉన్న జీవో 29 ను రద్దు చేయాలని మొత్తం ఐదు తీర్మానాలను చేశాం. ఈ ఐదు తీర్మానాలను గవర్నర్, సీఎంలకు పంపిస్తామని తెలియచేశారు. విద్యార్థుల పోరాటానికి మెయిన్ స్ట్రీమ్ మీడియా మద్దతుగా నిలవటం లేదు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ఇలాగే వెలికి ప్రయత్నాలు చేశారు. గ్రూప్-1 విషయంలో మెయిన్ స్ట్రీమ్ మీడియా అంతా కూడా ప్రభుత్వానికి మద్దతుగా నిలవటం దురదృష్టం. నిరుద్యోగుల వెర్షన్ ను కూడా మెయిన్ స్ట్రీమ్ మీడియా చూపించాలని కోరుతున్నా. నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించే వరకు పోరాటం చేస్తామని మీకు హామీ ఇస్తున్నని అన్నారు. అనంతరం గ్రూప్ వన్ అభ్యర్థులతో కలిసి భోజనం చేశారు.

# మరింత ప్రభావవంతంగా కొనసాగిన "నారిశక్తి"




అక్టోబర్ 9 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) కార్యక్రమం ఈ బుధవారం కూడానారి శక్తి.. నిర్మల్ పోలీసింగ్ లో మహిళా మైలురాయి %-%బ్లూ కోర్టు, డయల్ 100 కి సత్వర ప్రతి స్పందన నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ నాయకత్వంలో ప్రతీ వారం లాగే ఈ బుధవారం కూడా "నారిశక్తి" కార్యక్రమం మరింత ప్రభావవంతంగా కొనసాగింది. నిర్మల్ పోలీస్ శాఖ చేపడుతున్న ప్రతి బుధవారం "నారిశక్తి" కార్యక్రమంలో భాగంగా, నిన్న మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారు.వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి, గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు.మరియు ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు.విలేజ్ పోలీసింగ్ లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణా పై ప్రజలకు చైతన్యం కల్పించారు.అనంతరం నారిశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.ఈ "నారి శక్తి" కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జెడ్పీటీసీ,ఎంపీటీసీ నామినేషన్లలో ఎటువంటి లోటుపాట్లకు తావు ఇవ్వకూడదు



అక్టోబర్ 9 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం ) జిల్లాలో జరుగుతున్న మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆమె, సౌకర్యాలు, హెల్ప్‌డెస్క్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులు ఇచ్చిన వివరాలు తెలుసుకున్నారు.నామినేషన్ల స్వీకరణలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, ప్రతి రికార్డును పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద నిరంతర పటిష్ఠ పోలీసు బందోబస్తు కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడుతలో తొమ్మిది జెడ్పీటీసీ, 75 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. నామినేషన్లు నేటి నుంచి 11వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడతాయని, అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి, అభ్యర్థులకు అవసరమైన సమాచారం అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ తనిఖీలో తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ లక్ష్మీకాంత్ రావు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొమురంభీంకు ఘన నివాళి



బజార్హత్నూర్ అక్టోబర్ 09,(నిజం చెపుతాం)మండలం కేంద్రంలోనీ అనంతపూర్ లో గురువారం కుమురం భీం వర్ధంతిని నిర్వహించారు. సంప్రదాయ పూజలు నిర్వహించి, భీం విగ్రహానికి పూల మాలాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాజీ ఎంపీపీ సిడాం మాన్కు మాట్లాడుతూ.. జల్, జంగాల్, జమీన్ కోసం కోసం పోరాటం చేసి అసువులు బాసిన భీం ఆశయాలను కొనసాగించాలని కోరారు. నేటి యువత ఆదివాసీ హక్కుల కోసం భీం స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ సిడాం హీరాలాల్,మహాజన్ కోరెంగ భీంరావ్, దేవారి ఆత్రం జంగు, సిడాం మన్కు, సిడాం గుణ్వత్ రావ్, సిడాం సంభు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అజిత్ సీడ్స్ పత్తి పంట క్షేత్ర ప్రదర్శన.. రైతులకి అవగాహన




నేరడిగొండ అక్టోబర్ 09(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం లోని కొలారి గ్రామంలో అజిత్ సీడ్స్ కంపెనీ వాళ్ళు ఏసి హెచ్ 1199 రకం పై అజిత్ సీడ్స్ కంపెనీ ఆర్ యం. వొర్స వేణు యాదవ్, సిహెచ్ రాకేష్ సోషల్ ఆఫీసర్. ఏ పోతన్న, సోషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో గురువారము రైతులకు గుడిహత్నూర్ మండలంలోని కోలారి గ్రామంలో తాత్యారావు రైతు పత్తి పొలంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అజిత్ సీడ్స్ కంపెనీ ఆర్ ఎం. వొర్స వేణు యాదవ్ మాట్లాడుతూ. అజిత్ సీడ్స్ కంపెనీ వారి పత్తి రకం ఏసిహెచ్ 1199 ఈపుగా పెరిగి అన్ని రకాల వాతావరణ పరిస్థితులను చీడపీడలను సమర్థవంతంగా తట్టుకొని ఒక్కో మొక్కకు సుమారు 60నుండి 80 కాయలు ఉన్నాయని రైతులు ఇలాంటి అధిక దిగుబడినిచ్చే వెరైటీని ఎంచుకోవాలని సూచించారు.ఈ అజిత్ సీడ్స్ ప్రభావం చూపిందని తెలిపారు. ఈ సదస్సులో కొలారీ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జడ్పిటిసి ఎంపిటిసి స్థానిక సంస్థల ఎన్నికల ను పగడ్బందీగా నిర్వహిస్తాం- జిల్లా.ఎస్పీ



అక్టోబర్ 9 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఎన్నికల కోడ్ రూ.50 వేలకు మించి పట్టుబడితే సీజ్ సోషల్ మీడియా పోస్టులపై కఠిన చర్యలుస్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు నిర్మల్ ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో ఎన్నికల నియమావళిని (కోడ్) పటిష్టంగా అమలు చేస్తామన్నారు. కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.ఎన్నికల ఏర్పాట్లు %-% ముఖ్య ఆదేశాలున్నికల ప్రక్రియ నవంబర్ 11తో పూర్తవుతుందని, అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలవుతుందని ఎస్పీ చెప్పారు. ఎలక్షన్ సెల్ ఏర్పాటు: జిల్లాలో ఎన్నికల సమన్వయం కోసం ప్రత్యేక ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేసి, అనుభవజ్ఞులైన సిబ్బందిని నియమించారు. చెక్ పోస్టులు: ఏడు అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని చెక్ పోస్టులలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బైండోవర్: గత ఎన్నికల నేరాలకు పాల్పడిన వ్యక్తులను, రౌడీషీటర్లను సంబంధిత రెవెన్యూ అధికారుల ముందు బైండోవర్ చేయాలని సూచించారు. ఆయుధాలను ముందస్తుగా స్వాధీనం చేసుకుంటామన్నారు. నగదు పరిమితి: సరైన ఆధారాలు లేకుండా రూ.50,000 కంటే ఎక్కువ నగదు వెంట తీసుకువెళ్లరాదని, నిబంధన ఉల్లంఘిస్తే నగదును స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. నామినేషన్ నిబంధనలు: నామినేషన్ దాఖలు చేసే కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధిలో మాత్రమే ఊరేగింపులకు అనుమతి ఉంటుందని, కార్యాలయంలోకి అభ్యర్థి, అర్హులైన సహాయకులకు మాత్రమే ప్రవేశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు అనుమతి పొందిన వాహనాలు మాత్రమే ఉపయోగించాలి. ర్యాలీలు, లౌడ్‌స్పీకర్లు: ఊరేగింపులు, ర్యాలీలు కుల, మత, ప్రాంత, వర్గ విభేదాలు రేకెత్తించే విధంగా ఉండరాదు. వాహనాలపై లౌడ్‌స్పీకర్ల వినియోగానికి అధికారుల అనుమతి తప్పనిసరి.సోషల్ మీడియాపై నిఘాసోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచామని ఎస్పీ స్పష్టం చేశారు. తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే విధంగా, అవమానపరిచే విధంగా వదంతులు సృష్టిస్తే సంబంధిత వ్యక్తులు, వాట్సప్ అడ్మిన్లపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన, వెంటనే డయల్ 100కు లేదా పోలీస్ కంట్రోల్ రూం 8712659555, వాట్సాప్ నంబర్ 8712659599కు సమాచారం ఇవ్వాలని కోరారు. అభ్యర్థులు, పార్టీలు చట్టపరమైన నియమాలు పాటించి శాంతి భద్రతలతో ఎన్నికలు జరగడానికి సహకరించాలని కోరారు.

# సొంతగూటికి చేరిన ఉద్యమ కారుడు భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రగన్ రెడ్డి

**- కల్తీ కాంగ్రెస్ లో కలవలేము**
**- ఉద్యమ కారులను సొంతగూటికి చేరవేర్చిన వడూర్ దశరత్**
**- ఉద్యమ పార్టీలోనే సుఖం సంతోషం**
**- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



బజార్ హత్నూర్ అక్టోబర్ 09,(నిజం చెపుతాం) మండల కేంద్రంలోని వర్తమన్నూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు భాస్కర్ రెడ్డి మరియు పిప్రి మాజీ సర్పంచ్ రగన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి సొంతగూటికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉద్యమ కారుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. కల్తీ కాంగ్రెస్ లో కలవలేమని ప్రతిపక్షంలో ఉన్నా సొంత గూడు, ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ పార్టీనే సుఖంగా ఉంటుందని తిరిగి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఉద్యమంతో తెలంగాణనే సాధించిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలోనే క్షేమంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి






**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

అక్టోబర్ 9 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ జిల్లాలో జెడ్పిటిసి ఎంపీటీసీ జరుగుతున్న మొదటి విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.

గురువారం కడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అభ్యర్థులకు సకాలంలో సమాచారం అందించేందుకు హెల్ప్‌డెస్క్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ దాఖలు ప్రక్రియలో అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రతి రోజు స్వీకరించిన పత్రాలను భద్రపరచి, సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని తెలిపారు.

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. నామినేషన్లపై రోజువారీ నివేదికలను కలెక్టరేట్‌కు పంపాలని సూచించారు.

ఈ పరిశీలనలో జెడ్పీ సీఈవో గోవింద్, డిఆర్డివో విజయలక్ష్మి, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీఓ అరుణతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన జిల్లా మహిళా సమైక్య మాజీ అధ్యక్షురాలు వనజ

**- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



నేరడిగొండ అక్టోబర్ 09(నిజం చెపుతాం):నెరడిగొండ మండల కేంద్రానికి చెందిన జిల్లా మహిళ సమైక్య మాజీ అధ్యక్షురాలు ముదుల్కర్ వనజ వారి అనుచరులతో కలిసి ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వనజ మరియు వారి అనుచరులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నెరడిగొండ మండల కేంద్రంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళ సమైక్య మాజీ అధ్యక్షురాలు వనజ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని, మహిళలకు నెలకు 2500 ఇస్తానని చెప్పి నమ్మించి గొంతు కోసిందని, ఉచిత బస్సు పేరిట గొడవలు పెట్టిందని మండిపడ్డారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెబుతామన్నారు. మహిళలు అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, ఎప్పుడూ సంప్రదించిన అండగా నిలబడే ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పక్షంలో ఉండాలని, బీఆర్ఎస్ లో చేరడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు చేసిన మోసాలకు మహిళలు మండిపడుతున్నారని, వారికి కచ్చితంగా మహిళలే బుద్ధిచెబుతారని, ఆడ బిడ్డలను మోసం చేస్తే ఎవరు బాగుపడరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రవీందర్ రెడ్డి, పందరీ, దేవేందర్ రెడ్డి, ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# 10వ తరగతి విద్యార్థులు గమనించాలి (ఎస్ ఎస్ సి )వెబ్‌సైట్ లో వివరాలు వెంటనే సరిచూడండి

అక్టోబర్ 9 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి డి భోజన్న ఒక కీలక విషయాన్ని తెలియజేశారు. యుడైస్ ప్లస్లో ఉన్న 10వ తరగతి విద్యార్థుల వివరాలు ప్రస్తుతం బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తెలంగాణ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. ప్రధానోపాధ్యాయులు ఈ వివరాలను సరిచూసుకోవాలి.జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ ఎస్ ఎస్ సి ఐ డి పాస్‌వర్డ్ ఉపయోగించి వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలని ఆయన సూచించారు. వెబ్‌సైట్‌లో ఉన్న వివరాలను పాఠశాల అడ్మిషన్ రిజిస్టర్ ప్రకారం ప్రధానోపాధ్యాయులు పోల్చి చూసుకోవాలి. ఏమైనా తప్పులు ఉంటే, వాటిని వెంటనే యుడైస్ ప్లస్లో అప్‌డేట్ చేయాలి. ఈ వివరాల ఆధారంగానే మార్చి 2026లో జరగబోయే 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల నామినల్ రోల్ రూపొందించబడుతుందని అధికారి తెలిపారు.

# బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మొండిగుట్ట యువకులు..



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 09 (నిజం చెపుతాం)మామడ మండలం మొండిగుట్ట గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు 50 మంది బుధవారం ఇస్లవాత్ బాలాజీ (రిషి కుమార్), రమేష్, భీమేశ్ ఆధ్వర్యం లో గురువారం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ప్రజల అభివృద్ధి, సామాజిక న్యాయం, మరియు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుంది. యువత ఈ ఆలోచనలకు ఆకర్షితులవ్వడం సంతోషకరం అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను డీసీసీ అధ్యక్షులు కండువా కప్పి, పార్టీ లోకి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నేనావత్ శ్రీనివాస్ తో రాథోడ్ వసంత, బోడ సునీల్, దుంగవత్ విజయ్, బోడ గజానంద్, ఆడే ప్రహ్లాద్, బోడ రాజు,జాదవ్ కిరణ్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమం లో ,వ్యవసాయ మార్కెట్ సోమా భీమ్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మరియు పలువురు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# జోడేఘాట్‌లో ఘనంగా కుమ్రం భీం వర్ధంతి

**- నివాళులర్పించిన మంత్రులు జూపల్లి, అడ్లూరి లక్ష్మణ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 09 (నిజం చెపుతాం)జల్.. జంగిల్.. జమీన్ కోసం పోరాడిన కుమ్రం భీం పోరాట స్ఫూర్తి తెలంగాణకే కాదు యావత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం జోడేఘాట్ లో ఆదివాసీల ఆరాధ్యదైవం కుమ్రం భీం 85వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కుమ్రం భీం విగ్రహానికి సంప్రదాయబద్ధంగా నివాళులర్పించారు. సమాధి వద్ద పుష్పాంజలి ఘటించి పూజలు చేశారు. భీం స్మృతి చిహ్నం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... ఆదివాసీల ఆశాజ్యోతి కుమ్రం భీం పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని, ప్రజల కోసం, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం.. బానిసత్వపు సంకెళ్లు తెంచడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని, స్వయంపాలన ఉద్యమానికి పితామహుడిగా నిలిచిన కుమ్రం భీం చరిత్ర భావితరాలకు ఆదర్శనీయమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,ఎమ్మెల్సీ దండే విఠల్, కుమ్రం భీం మనువడు సోనేరావు, ఆదివాసీ సంఘాల నేతలు,తదితరులు పాల్గొన్నారు.


# రైతుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వం

**-మక్కా కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి :జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్**



లోకేశ్వరం, అక్టోబర్ 09 (నిజం చెపుతాం) మక్కా కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులకు మద్దత్తు ధర 2400 అందించాలని లోకేశ్వర మండల బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.రైతులు దళారులకు రూపాయలు 1500,1600 అమ్మి మోసపోతున్నారని. ఇప్పటికే రైతు భరోసా రాక, రుణ మాఫీ, సన్న బియ్యం కు బోనస్ లేక రైతులు కష్టాల్లో ఉన్నారని రైతులకు న్యాయం చేయాలనీ బి ఆర్ ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ అన్నారు.ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్, బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, సందీప్, అనిల్, వేణు పటేల్, దండే రమేష్, ప్రవీణ్, సర్దార్ భోజరెడ్డి,బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

# నిరాశ పరిచిన కోర్టు తీర్పు




నేరడిగొండ అక్టోబర్ 09(నిజం చెపుతాం) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 పై హెచ్ సి. స్టే విధించింది. దీంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది.ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న పోటీదారుల్లో పల్లెల్లో గ్రామాల్లో మండలాల్లో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోయింది. ఎంపీటీసీ జెడ్పీటిసి, సర్పంచ్ వార్డు సభ్యులకు పోటీకి సిద్ధమైన పోటీదారుల్లో కోర్టు నిరాశ మిగిల్చింది. దీంతో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోయింది.

# నిజామాబాద్ లో ఎస్సీ వసతి గృహం నుండి ముగ్గురు బాలికలు మిస్సింగ్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ నిజామాబాద్ ఎస్సీ వసతి గృహం నుండి ముగ్గురు బాలికల మిస్సింగ్. నిజామాబాద్ నగరంలో గేటుకు తాళం వేసి ఉండగా బయటకు ఎలా వెళ్లారో అర్థం కాని పరిస్థితి... ఆందోళనలో తల్లిదండ్రులు...రెండు రోజుల క్రితం హెచ్చరించిన విషయం తెలిసిందే...నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోట గల్లీలో గల ప్రభుత్వ బాలికల పాఠశాల కళాశాల ప్రాంగణంలో ఉన్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వసతి గృహం నుండి ముగ్గురు మైనర్ అమ్మాయిలు తెల్లవారుజామున మూడున్నర నుండి నాలుగు గంటల ప్రాంతంలో వెళ్లిపోయినట్టు సమాచారం... అయితే ముగ్గురు అమ్మాయిల్లో ఒకరు 9వ తరగతి చదువుతుండగా మరో ఇద్దరు అమ్మాయిలు పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్నట్టు తెలిసింది... విషయం తెలుసుకున్న పిల్లల తల్లిదండ్రులు రెండో టౌన్ పోలీసులను ఆశ్రయించగా వసతి గృహాన్ని సందర్శించి పిల్లల కోసం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు...విద్యార్థినులు ఏ కారణం చేత బయటకు వెళ్లారో విద్యార్థులు వస్తే గాని తెలియని దుస్థితి. ఆందోళనలోతల్లిదండ్రులు.గేటుకు తాళం వేసి ఉండగా ఎలా బయటకు వెళ్లారో అర్థం కాని పరిస్థితి..



# స్థానిక' ఎన్నికలకు బ్రేకింగ్

**- బీసీ రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే**
**- ఈ ఉదయం విడుదలైన నోటిఫికేషన్పై కూడా...**
**- పిటిషన్లకు రెండు వారాల సమయం**
**- 4 వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం**



ఇచ్చోడ అక్టోబర్ 09,(నిజం చెపుతాం) తెలంగాణ హైకోర్టులో ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణలో జరగనున్న స్థానిక సంస్థ ఎన్నికలు వేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించింది.నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అంతకుముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశానికి సంబంధించిన తెలంగాణ హైకోర్టులో విచారణలో భాగంగా ఏజితన వాదనలు వినిపిస్తూ,57.6 శాతం బీసీ జనాభా ఉందని సర్వే తెలిసిందనీ బీసీ సంకెలపై ఎలాంటి అభ్యంతరం లేనప్పుడు పిటిశాన్ రిపోర్ట్ ఎందుకు.. బిల్లులపై ఒకసారి కూడా అభ్యంతరం తెలుపలేదు అని తెలిపారు. లోకల్ బాడీ ఎన్నికలపై హైకోర్టు స్టే విధించడంతో ఆశావాహుల్లో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు తీవ్ర ఉత్కంఠం నెలకొందని తెలిపారు.ం

# పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి





జనగాం జిల్లా అక్టోబర్ 9(నిజాం చెపుతాం): ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవ కుమార్

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు చేస్తున్న నిరసనకు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు మూడేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యజమాన్యాలు మీ పిల్లలకు విద్యను అందించలేమని లేఖలు రాస్తున్నాయి దీనివల్ల పాఠశాలలలో చదువుతున్న 23 వేల మంది దళిత విద్యార్థులు 7000 మంది గిరిజన విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు తక్షణమే పెండింగ్ లో ఉన్న 154 కోట్ల బకాయిలను విడుదల చేయాలన్నారు గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న బకాయిలు రాక విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెయింటినెన్స్ స్పందించి బకాయిలను విడుదల చేయాలన్నారు లేదంటే రాబోయే రోజులలో విద్యార్థులను తల్లిదండ్రులను ఏకం చేసి ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొమ్మిశెట్టి ఆర్య జిల్లా కమిటీ సభ్యులు మనిత్ రాజ్ నాయకులు సాయి కార్తీక్ మానస స్నేహ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉప్పల్లో మాజీ నక్సలైట్ల ఆవేదన

**- నాడు తుపాకీ పట్టి దొరలను ఎదిరించాం**
**- నేడు అక్రమదారుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చేతిలో మోస పోయాం**
**-పునరావాసం కింద ఇచ్చిన ఇళ్ల స్థలాలను చిలుకానగర్ కార్పొరేటర్ భర్త కబ్జా చేశాడు**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 9 (నిజం చెపుతాం) నాడు దొరలకు, పెత్తందారులకు వ్యతిరేకంగా తుపాకీ బట్టి నక్సలైట్లుగా ఉద్యమం చేశాం. ఎంతోమంది పేదలకు న్యాయం చేశాం కానీ నేడు మహానగరంలో మాయగాడి చేతిలో మోసపోయి గోసబడుతున్నామని పలువురు మాజీ నక్సలైట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పలువురు మాజీ నక్సలైట్లకు ఉప్పల్ లోని హైకోర్టు కాలనీ సమీపంలో వెయ్యి గజాల ఇంటి స్థలాలను 2003లో తెదేపా గవర్నమెంట్ హెూం మంత్రి దేవేంద్ర గౌడ్ సమక్షంలో ఇవ్వడం జరిగింది అప్పటినుంచి వారి స్వాధీనంలోనే ఇంటి స్థలాలు ఉన్నాయి. ఇటీవల చిలుకానగర్ కార్పొరేటర్ భర్త బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తమ ఇంటి స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలను చేస్తూ తమను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా ఆరోపించారు భూ కబ్జాదారుడు, ఆక్రమణదారుడైన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో తమకు ప్రాణాన్ని కూడా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేసే విధంగా సహకరించాలని కోరుతున్నారు.తమ ప్లాట్ లను కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్న బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పై 420, ఇతర సెక్షన్ల కింద కేసులో నమోదు చేసి, వెంటనే అరెస్టు చేసి, తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# చంద్రపూరీ ఎక్స్టెన్షన్ రోడ్ పనుల కోసం కలెక్టర్ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 9 ( నిజం చెపుతా%శీ% )కాప్రా డివిజన్ పరిధిలోని చంద్రపురి ఎక్స్టెన్షన్ లో 24 లక్ష రూపాయల నిధులతో మంజూరు ఐన సీసీ రోడ్డు నీ ప్రభుత్వ స్థలం వుండడంతో ఎం ఆర్ ఓ రోడ్డు పనులు ఆపడం జరిగింది.వెంటనే ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరువతో గురువారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మనూ చౌరది ఐఏఎస్ ను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తానని అధికారులు తొందరగా పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ కాలనీ అధ్యక్షులు సంతోష్ నాగేశ్వర్ రావు, బద్రయ్య, రామకృష్ణ రెడ్డి, దామోదర్ , కాలనీ వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్పోర్ట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కలిసిన ఇలిటం నరసింహారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 9 (నిజం చెపుతాం)తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు ఓనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ని కలిసి రిసిప్రోకల్ అగ్రిమెంట్ పైన చర్చ చేయడం జరిగింది వారు సాధ్యాలు అసాధ్యాలు చర్చిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొండ గోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఇలిటం నరసింహారెడ్డి ట్రెజరర్ కొండల్ రెడ్డి హరీష్ సోమయ్య సంతోష్ రెడ్డి ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## ఎన్ ఐ ఆర్ డి లో జలసంవాద్ - నీటి సంరక్షణపై రాష్ట్రాలవారీ చర్చలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ అక్టోబర్ 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎన్ ఐ ఆర్ డి ఆర్డి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవెలప్మెంట్ రాజేంద్రనగర్ లో 2 రోజు ల జలసంవాద్ నీటి ప్రాముఖ్యత అనే అంశం పై శిక్షణ కార్యక్రమం విభవాని ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజీవ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.భవాని ఇండియా,. ప్రదీప్ కుమార్ సింగ్ డైరెక్టర్ ఉన్నతి భారతి అభియాన్, డాక్టర్ రమేష్ డైరెక్టర్ ఎన్ ఐ ఆర్ డి ఇన్స్టిట్యూట్ మరియు హరిప్రసాద్ స్టేట్ కోఆర్డినేటర్ వి. భవాని ఇండియా. ఈ శిక్షణ లో భాగంగా నీటిని ఏ విధంగా ఒడిసి పట్టాలి, ప్రజల బాధ్యత, ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల బాధ్యత అనే అంశాలు చర్చించి తీసుకోవాల్సిన చర్యలు జాగర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, కేరళ రాష్ట్రాల నుండి స్వచ్ఛంద సంస్థలు, విద్య సంస్థలు, టెక్నికల్ ఇన్స్టిట్యూట్లు నుండి 60 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిపిఓ రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ప్రెస్ క్లబ్

### - అక్రమ నిర్మాణాలపై డిపిఓ కు వినతి పత్రం అందజేసిన జిల్లా ప్రెస్ క్లబ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ అక్టోబర్ 9 (నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐ డి ఓ సి కార్యాలయంలో నూతన జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా డిపిఓ రాంబాబును సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ మీడియా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తేవడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు లక్ష్మీదేవి పల్లి అన్నపురెడ్డిపల్లి ములకలపల్లి తదితర మండలాల్లో గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజనేతరులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల ను నిలుపుదల చేయాలని గిరిజన చట్టాలను అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు అందజేశారు. సానుకూలంగా స్పందించిన డిపిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై తగు చర్యలు తీసుకుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్ భద్రాచలం ప్రభాకర్ కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు

సోమాజిగూడ, అక్టోబర్ 9 (నిజం చెప్తాం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నుండి టికెట్ లభించిన సందర్భంగా నవీన్ యాదవ్ ని అభినందించడానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు.. పార్టీ శ్రేణులు.. మహిళా నాయకులు. యువ కార్యకర్తలు. సినీ పరిశ్రమ ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, అభిమానులు భారీగా తరలి వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల మద్దతుతో ప్రజానాయకుడిగా ఎదుగుతున్న నవీన్ యాదవ్ కి ఇది మరొక విజయపథం ఆరంభమని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నర్రి నరసింహ్మా ను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు నాయక్

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్09,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్రి నరసింహ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ నేపథ్యంలో నారాయణపురం మండలం వాచ్యతండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాకుండోతు రాజు నాయక్ ఆయన్ను ఆస్పత్రిలో పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## తుర్కయంజాల్‌లో 'హాంగ్యో' ఐస్ క్రీమ్ సెంటర్ ప్రారంభం

### - హాజరైన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్09,(నిజం చెపుతాం):తుర్కయంజాల్ ప్రజలకు రుచిలో కొత్త అనుభూతిని పరిచయం చేస్తూ,ప్రముఖ ఐస్ క్రీమ్ బ్రాండ్ హాంగ్యో (హాంగ్యో),యొక్క అధికారిక ఐస్ క్రీమ్ పార్టనర్ స్టోర్ అత్యంత వైభవంగా ప్రారంభమైంది.ప్రాంతీయ ప్రముఖులు,యువత సమక్షంలో,లింగంపల్లి నాగరాజు ఈ స్టోర్‌ను ప్రారంభించి తుర్కయంజాల్ వాసులకు అత్యుత్తమ నాణ్యత గల ఐస్ క్రీమ్ ఉత్పత్తులను అందించడానికి ముందుకు వచ్చారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,ముఖ్య అతిథిగా విచ్చేసి,స్టోర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన లింగంపల్లి నాగరాజు,ని అభినందించారు.నగర శివార్లలో ఇలాంటి నాణ్యమైన వ్యాపార సంస్థలు ఏర్పాటు కావడం ఈ ప్రాంత అభివృద్ధికి నిదర్శనం యువతకు,ప్రజలకు మంచి నాణ్యమైన ఉత్పత్తులను అందించాలనే నాగరాజు సంకల్పం ప్రశంసనీయం అని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ పాశం ఉపేందర్ రెడ్డి,దోటి సైదులు,లింగంపల్లి అంజి,తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లాలో కలపాలనే సంఘీభావ దీక్షకు విశేష ప్రజా స్పందన




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.జిల్లా బ్యూరో.అక్టోబర్ 9.నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం నియోజక వర్గాన్ని కాకినాడ జిల్లా కలపాలనే డిమాండ్ తో సంఘీ భావ దీక్షను గురువారం రామచంద్రపురం నియోజక వర్గ అఖిలపక్ష (జెఏసీ) గౌరవ అధ్యక్షులు డాక్టర్ చెలికాని స్టాలిన్ , మోడరన్ విద్యా సంస్థల కరెస్పాండంట్ జి.వి రావు,రాష్ట్రసర్పంచ్ సంఘాల గౌరవ అధ్యక్షుడు పడాల రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో రామచంద్ర పురం నియోజక వర్గ అఖిల పక్ష (జెఏసీ) కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బత్తుల సిద్ధూ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవల్లి గోపాల్ రావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దొమ్మలపాటి సత్యనారాయణ, వైఎస్ఆర్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీధర్, సీపీఐ పట్టణ నాయకులు, రామచంద్రపురం చామర్స్ అఫ్ కామర్స్ పసుపులేటి సత్తిబాబు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు బలరాం, జనసేన పార్టీ కౌన్సిలర్ అంకం శ్రీను, కృత్తివెంటి పేర్రాజు పంతులు ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఛైర్మన్ నాయుడు మాస్టర్, డైరెక్టర్ మార్ని సుబ్బారావు, సీపీఐ పట్టణ నాయకురాలు శారద తదితరుల ఆల్ తరిమిలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజలను విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు మాట్లాడుతూ... రామచంద్రపురం నియోజక వర్గాన్ని పూర్తిస్థాయిలో కాకినాడ జిల్లాలో కలపాలని గత రెండు నెలల నుండి భారీ ఎత్తున ప్రజలు కదిలి పోరాటం చేస్తున్నారని, ఈ అఖిల పక్ష (జెఏసీ) ఉద్యమం లో కీలకంగా కూటమి ప్రభుత్వం నాయకులు కూడా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి ఈ సమస్యను తెలియపరచడం జరిగిందని, అదేవిధంగా ఉప సంఘం కన్వీనర్ అనగాని సత్య ప్రసాద్ దృష్టికి కూడా తీసుకుని వెళ్ళడం జరిగిందని పేర్కొన్నారు. రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో కలపాలనే డిమాండ్ మీద మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించాలని కోరారు. అనేకమంది రాజకీయ నాయకులకు నియోజకవర్గం అండగా నిలిచిందని, కావున రామచంద్రపురం నియోజవర్గ ప్రజల ఆకాంక్ష కనుగొనంగా కాకినాడ జిల్లాలో కలపాలని పేర్కొన్నారు.లేనిపక్షంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. అందులో భాగంగా రామచంద్ర పురం చాంబర్స్ అఫ్ కామర్స్ ఒకరోజు పట్టణ బంద్ పిలుపు యిచ్చిందని, తేదిని త్వరలో నిర్ణయిస్తామన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి..

### - సిజెఐ బి.ఆర్ గవాయి దాడి ఘటన న్యాయ వ్యవస్థను దెబ్బతీసే కుట్ర..
### - సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 09(నిజం చెపుతాం)స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన నిత్యం ప్రజల కోస%శీ% పోరాటాలు ఉద్యమాలు నిర్వహించే ప్రజల గొంతుకగా నిలుస్తున్న సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఉప్పల ముత్యాలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ...అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నుండి కాంగ్రెస్తో ఈ రాష్ట్రంలో అవగాహనతో ఉన్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కలిసి పనిచేయడానికి సిపిఐ సిద్ధంగా ఉ%శీ%దని,సిపిఐకి బలం ఉన్నచోట్ల జడ్పీటీసీ లుగా,ఎంపీటీసీలుగా,సర్పంచులుగా,వార్డు మెంబర్లుగా పోటీ చేసే స్థానాలకు సీట్ల సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని,కాంగ్రెస్తో పాటు సిపిఎం ఇతర వామపక్ష పార్టీలతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు వెళ్తామని ఆయన అన్నారు.భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి ప్రజాస్వామ్య పునాదులపై జరిగిన దాడి అని,ఈ దాడిని భారతీయ సమాజం ముక్తకంఠంతో కండించాలని,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ న్యాయవ్యవస్థకు ప్రతీక అని,ఆయనపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య పునాదులపై దాడి చేయడమేనని,దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్ను కఠినంగా శిక్షించాలని అయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ,చెడ చంద్రయ్య,రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు,జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య,బండి జంగమ్మ,కళ్లెం కృష్ణ,ఎండి.ఇమ్రాన్,చెక్క వెంకటేష్,ఏశాల అశోక్,చిగుర్ల లింగం,పెరబోయిన మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో విఫలం: పైళ్ల శేఖర్ రెడ్డి



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్09:నిజం చెపుతాం (మహేష్):-మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కాంగ్రెస్ హామీల అమలు తీరుపై విమర్శలు గుప్పించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన 'కాంగ్రెస్ బాకీ కార్డుల' పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, కోట మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ అందెల హరీష్ యాదవ్,బందారపు లక్ష్మణ్ గౌడ్, కంజర్ల గణేష్, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## మత్స్యకారుల సమస్య పరిష్కారానికి 100 రోజులు సమయం

### - 2,3 మరల ఉప్పాడ సముద్ర ప్రాంతానికి వస్తానన్న పవన్ కళ్యాణ్
### - పిసిబి కంపెనీలతో మాట్లాడటానికి100 రోజులు సమయం అడిగిన డిప్యూటీ సీఎం



యు కొత్తపల్లి మండలం నిజాం రిపోర్టర్ అక్టోబర్ 9 ఈరోజు ఉదయం 11 గంటలకు కాకినాడ జిల్లా కలెక్టరేట్లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు చేరుకోవడం జరిగింది సుమారు 200 మసికారులతో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో పసికారులు సమస్యలు చెప్పడం జరిగింది పవన్ కళ్యాణ్ సమస్య పరిష్కార దశగా ముందుకు వెళ్దామని హామీ ఇచ్చారు అనంతరం హెలికాప్టర్లో ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ కు చేరుకొని కారులు రోడ్డు మార్గం ద్వారా ఉప్పాడ సెంటర్లో ఏర్పాటు చేయబడిన సభలో పాల్గొన్నారు సముద్రంలో విడుదలయ్యే వ్యర్థాల గురించి మాట్లాడారు 2005లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయంలో ఈ వ్యర్థాలు విడుదల చేసే కంపెనీలు వచ్చాయని ఇది సుమారు 20 ఏళ్ల నాటి ప్రణాళికని వివరించారు ఈ సమస్య ఒక్కరోజు రెండు రోజుల్లో అయిపోయేది కాదని ఈ సమస్య పరిష్కారానికి దీనిని క్షుణ్ణంగా పరిశీలించి అన్ని కెమికల్ ఫార్మా కంపెనీలతో మాట్లాడి ఒక పరిష్కారానికి రావడానికి నాకు 100 రోజులు సమయం కావాలని చెప్పడం జరిగింది అనంతరం ఉప్పాడ సముద్రానికి రక్షణ కూడా వెయ్యడం నా బాధ్యత అని ఖచ్చితంగా కేంద్రంతో నాకున్న సంబంధాలు బట్టి ఈ హామీ ఇస్తున్నానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కూటమి శాసనసభ మరియు పార్లమెంట్ మండల్ సభ్యులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

## భవిత కేంద్రమును పరిశీలించిన కలెక్టర్ ఎంఈఓ

జడ్చర్ల అక్టోబర్ 9 (నిజం చెపుతాం)ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం జడ్చర్ల లో ఏర్పాటు చేసిన భవిత కేంద్రం ను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మండల విద్యాధికారి మంజుల తనిఖీ చేశారు.భవిత కేంద్రం లో పిల్లలకు అందిస్తున్న పిజియో థెరపీ,స్పీచ్ థెరపీ విధానం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న టాయిలెట్ పరిశీలించి వెళ్లేందుకు భవనం నుండి దారి ఏర్పాటు చేయాలని సూచించారు.మండల విద్యాధికారి మంజుల తదితరులు ఉన్నారు



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి స్థానిక ఎలక్షన్లో గెలిపించండి

### - షాపెల్లి,శివపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నూతన మహిళ కమిటీ ఎన్నికమండల అధ్యక్షుడు చిటమట రఘు



ఏటూరునాగారం అక్టోబర్ 9 (నిజం న్యూస్)ఏటూరునాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘు గురువారం మండలం లోని శాపల్లి, శివాపూర్ గ్రామాల నూతన మహిళా కమిటీలు ఆయన సమక్షంలో వేస్తూ, బీఆర్ ఎస్ బాకీ కార్డ్ గురించి ఆయా గ్రామాల ప్రజలకు రఘు సవివరంగా వివరించారు.అదేవిధంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ,రానున్న స్థానిక ఎన్నికలల్లో గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి. ప్రజాసేవలో అంకితభావం ఉన్న అభ్యర్థులను గెలిపించుకుందాం. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అసహనం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం అసత్య ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ పై విషం కక్కుతున్నారు. ఏటూరునాగరం మండలానికి బస్ డిపో, సెంట్రల్ లైటింగ్, అగ్నిమాపక భవనం, గ్రామ గ్రామన సిసి రోడ్లు, ముస్లిం కమ్యూనిటీ హాల్, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ రుణాలు వేల కోట్ల నిధులు, మేడారం కు 150 కోట్లు, కొండాయి బ్రిడ్జికి 16 కోట్లు, కొత్త రేషన్ కార్డులు, 50వేల పైగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉచిత బస్సు, సన్న బియ్యం పంపిణీ.ఉచిత కరెంటు, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ అభివృద్ధి దిశగా పరుగెత్తుతుందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత ప్రభుత్వం ప్రజలకు ఇప్పటికి బాకీ పడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు చేల వినయ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, టౌన్ యూత్ అధ్యక్షుడు బండారి లక్కీ, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గికూరు భాగ్య,యూత్ నాయకుడు ఠాగూర్, షాపెల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కుక్కల రాములు,గ్రామ కమిటీ అధ్యక్షుడు భూసాని నరేష్,కుంభం తదితరులు పాల్గొన్నారు...


## భారీ వర్షం.. వాగులో కొట్టుకుపోయారు..

జడ్చర్ల అక్టోబర్ 9 (నిజం చెపుతాం)జడ్చర్ల మండలం కిష్టారం నుంచి అంబటాపూర్ వెళ్లే మార్గంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో స్థానిక పోతిరెడ్డి చెరువు వద్ద వాగు ప్రవహించడంతో వాగు దాటే ప్రయత్నంలో కిష్టారం గ్రామ పంచాయతీ పరిధి అంబటాపురం గ్రామానికి చెందిన తానెం బాలయ్య, రాములమ్మ దంపతులతోపాటు మరొకరు కూడా వాగులో కొట్టుకుపోయినట్లు గ్రామస్థులు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.





# నా సినీప్రయాణంలో ఈ పాత్ర ప్రత్యేకం





రవితేజ హీరోగా నటిస్తున్న చిత్రం 'మాస్ జాతర'. రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 31న థియేటర్లలో అడుగుపెట్టనున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన టీజర్, రెండు పాటలకు విశేష స్పందన లభించింది.విడుదల తేదీ సమీపిస్తుండటంతో చిత్రబృందం వరుస ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నాయకానాయికలతోపాటు దర్శకుడు ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ.. "ఈ సినిమాలో నేను పోషించిన ఆర్‌పీఎఫ్ (రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్) అధికారి పాత్ర సరికొత్తగా ఉంటుంది. ఇది నా సినీ ప్రయాణంలో ప్రత్యేకమైన పాత్ర.దర్శకుడు భాను ప్రతిభావంతుడు. ఏదైనా సన్నివేశాలను ఇంకా మెరుగ్గా చేయాలని షూటింగ్ టైమ్‌లో చెప్పినప్పటికీ ఎక్కువగా సమయం తీసుకుకోడు. చాలా వేగంగా మార్పులు చేయగలడు. భీమ్స్ అద్భుతమైన సంగీతాన్ని అందించాడు. వినోదం, మాస్ అంశాలతోపాటు హృదయాలను హత్తుకునే కుటుంబ భావోద్వేగాలతో నిండిన ఈ సినిమా ఆద్యంతం వినోదాత్మకంగా ఉంటుంది" అని తెలిపారు"ఈ సినిమాలో నేను సైన్స్ టీచర్‌గా కనిపిస్తాను. శ్రీకాకుళం యాసలో మాట్లాడే ఉల్లాసభరితమైన పల్లెటూరి అమ్మాయి పాత్ర నాది. నా మునుపటి పాత్రలకు పూర్తి భిన్నంగా ఉన్నందునే ఈ క్యారెక్టర్‌ను ఓకే చేశాను. స్క్రిప్ట్ చదివినప్పుడే చాలా నవ్వుకున్నాను. సెట్‌లో ఆ నవ్వులు రెట్టింపయ్యాయి. రవితేజతో కలిసి నటించడం చాలా ఆనందకరమైన అనుభవం. ఆయనతో కలిసి పనిచేయడం చాలా సులభంగా ఉంటుంది.

# పుణెలో గీతాలాపన

రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న యాక్షన్ డ్రామా చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ బ్యానరపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. జాన్వీకపూర్ కథానాయి కగా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్ ఓ శక్తిమంతమైన పాత్ర పోషిస్తున్నారు. జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్ర ల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకొంటోందిమరోవైపు పోస్ట్-ప్రొడక్షన్ పనులు కూడా కొనసాగుతున్నాయి. షెడ్యూల్ ప్రకారం సినిమా పూర్తయ్యేలా టీమ్ ముందుకు సాగుతోంది. గురువారం తాజా షెడ్యూల్‌ను పుణెలో ప్రారంభించనుంది. ఈ షెడ్యూల్‌లో రామ్‌చరణ్, జాన్వీపై పాటను చిత్రీకరించను న్నారు



# గుడ్ ఫిలిం మేకర్ అనిపించుకోవడమే ఇష్టం

'మిరాయ్' లాంటి విజయవంతమైన చిత్రం తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నుంచి ఇప్పుడు ఓ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ రాబోతోంది. అదే సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న 'తెలుసు కదా' చిత్రం. ఇందులో శ్రీనిధిశెట్టి, రాశీఖన్నా కథానాయికలు. స్టైలిస్ట్ నీరజ కోన ఈ చిత్రంతో దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా అక్టోబర్ 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ నీరజ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలను పంచుకున్నారు.నాకు స్కూల్ డేస్ నుంచి రైటింగ్ ఇష్టం. ఒక దశలో సినిమాకు కథ రాయగలననే నమ్మకం కుదిరింది. అలా రాసుకున్న కథల్లో 'తెలుసు కదా' ఒకటి. -నేను దాదాపు వంద సినిమాలకు కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. 12 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నా. అదే నా ఎక్స్‌పీరియన్స్, లెర్నింగ్ స్కూల్. సిద్దు సింగిల్ సిట్టింగ్‌లో మొత్తం కథ విన్నారు. తర్వాత ఆయన మేనేజర్ ఫోన్ చేసి ఈ కథ చేస్తున్నామని చెప్పారు.. అది నా లైఫ్‌లో మర్చిపోలేను. ఇదొక లవ్‌స్టోరీ. ఇద్దరి మధ్య ఉండే ప్రేమకథ. ఒక కాంప్లెక్స్ సిటీ కూడా ఉంది. ఇది క్యారెక్టర్ డ్రివెన్ స్టోరీ. ఇందులో మూడు పాత్రలూ చాలా బలంగా ఉంటాయి. ప్రతి క్యారెక్టర్ నిజాయితీగా ఉంటుంది. ప్రతి పాత్రా భావోద్వేగంతో నిండి ఉంటుంది. నా దృష్టి కథను నిజాయితీగా చెప్పడంపైనే ఉంది. అబ్బాయి తీశారా.. అమ్మాయా.. అన్నదానికంటే గుడ్ ఫిలిం మేకర్ తీసిన సినిమా అని పేరు తెచ్చుకోవడమే ఇష్టం.

# కమిటీ కుర్రోళ్లు కాంబో రిపీట్

గత ఏడాది చిన్న చిత్రంగా విడుదలై భారీ హిట్ సాధించిన 'కమిటీ కుర్రోళ్లు' కాంబో మరోసారి రిపీట్ కానుంది. యంగ్ డైరెక్టర్ యదు వంశీ మరోసారి నిహారిక కొణిదెలతో చేతులు కలిపారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై మరో సినిమాను రూపొందించటానికి చర్చలు జరుపుతున్నారు. ఈ సినిమా 2026లో సెట్స్‌పైకి వెళ్లనుందని సమాచారం. సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి మానసశర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్ర కథను మానసశర్మ అందించగా స్క్రీన్‌ప్లే, డైలాగ్స్‌ను మానసశర్మ, మహేశ్ ఉప్పాల అందించారు. ఫాంటసీ, కామెడీ జోనర్ తెరెకెక్కనున్న ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తున్నారు.





# హ్యాపీ బర్త్ డే



తెలుగు చిత్రసీమలో అనతికాలంలోనే స్టార్ డైరెక్టర్‌గా ఎదిగిన వాళ్లలో వీవీ వినాయక్ ఒకరు. ఆయన పూర్తి పేరు గండ్రోతు వీర వేంకట వినాయక రావు. 1974, అక్టోబర్ 9న జన్మించిన ఆయన గురువారంతో 51వ పడిలో అడుగుపెడుతున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా చాగల్లు గ్రామం ఆయన స్వస్థలం. 2002లో జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన 'ఆది' చిత్రానికి తొలిసారి దర్శకుడిగా పనిచేశారు.



# నా గురించి ఏమనుకున్నా పట్టించుకోను

ఓవైపు సినిమాలు, మరోవైపు వ్యక్తిగత జీవితం. ఈ రెండు విషయాల్లో ఇటీవల సోషల్‌మీడియా లో బాగా ట్రెండ్ అవుతోంది నేషనల్ క్రష్ రష్మిక మందన్న. కొన్ని విషయాల్లో రష్మికకు ఫేవర్‌గా టాక్ నడుస్తుంటే మరికొన్ని విషయాల్లో ఆమెను విమర్శి స్తూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు. ఎప్పుడూ సోషల్‌మీడియా కామెంట్స్‌ను పట్టించుకోని రష్మిక ఈసారి మాత్రం ట్రోలింగ్‌పై ఘాటుగానే స్పందించింది. 'కాంతార: చాప్టర్1' చిత్రానికి ప్రేక్షకులంతా బ్రహ్మరథం పడుతున్న సంగతి తెలిసిందే.దీంతో నెటిజన్లు 'మీ కన్నడ ఇండస్ట్రీ నుంచి ఒక మంచి సినిమా వస్తే కనీసం స్పందించలేవా?!' అంటూ రష్మికను ట్యాగ్‌ట్రోల్ చేస్తున్నారు. ఈ కామెంట్స్‌పై విసిగిపోయిన రష్మిక సీరియస్ పోస్ట్ పెట్టింది. 'ఏ సినిమా అయినా విడుదలైన వెంటనే నేను చూడలేను. కాంతార కూడా అంతే. ఇటీవలే సినిమా చూశా. ఆ మూవీ టీమ్‌ను అభినందిస్తూ మెసేజ్ కూడా చేశా. తెర వెనుక ఏం జరుగుతుందనేది ఎవరికీ తెలియదు.